ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 05, ఆగష్టు 2024 16 పేజీలు





# ఏజెన్సీలో కార్పొరేట్ వ్యవసాయం

16 లో..

- గిరిపుత్రుల భూముల్లో తిష్టవేస్తున్న ఆంధ్రావాసులు
- అభివృద్ధి పేరుతో విలువైన అటవీ సంపద ధ్వంసం
- కనుమరుగవుతున్న జీడి, మామిడి తోటలు!!
- చోద్యం చూస్తున్న అధికారులు!!



ములకలపల్లి, ప్రభాతవార్త: ఏజెన్సీ భూములపై ఆంధ్రావాళ్ల కన్నుపడింది. ఇక్కడ భూములు వాణిజ్య పంటలకు అన్ని అనుకూలంగా ఉండటంతో పాటు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహం వారికి మరింత కలిసివచ్చే అంశమైంది. ఇక్కడ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఉచితంగా అందించడంతో ఆంధ్రాప్రాంతం వాళ్ళు ఇక్కడ వ్యవసాయం చేసేందుకు డేగల్లా వాలిపోయి కార్పొరేట్ వ్యవసాయానికి తెరలేపారు.

## పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

- పల్లెల్లో రాజకీయ వాతావరణం
- రిజర్వేషన్ల మార్పుపై సందిగ్ధం
- ఆరు నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేక పాలన

8వ పేజీలో...




## ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి : కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

16వ పేజీలో...







### ఇంట్లో పాతిపెట్టిన గంజాయిని పట్టుకున్న పోలీసులు

పసిగట్టి పట్టించిన పోలీసు గ్రేస్‌డాగ్ మణుగూరు సీఐ సతీష్ కుమార్

16లో...



# విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత

**కోదాడ ప్రభాతవార్త:**

పేదలకు నాణ్యమైన విద్య వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలంగాణ పౌర స్పందక వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.మంగ అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పౌర స్పందన వేదిక కోదాడ డివిజన్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో వైద్యశాలల్లో ఉన్న సమస్యలను పౌర స్పందన వేదిక సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించిందన్నారు. ప్రభుత్వ విద్య వైద్య రంగాన్ని కాపాడుకోవడమే పౌర స్పందన వేదిక లక్ష్యమన్నారు. పౌర స్పందన వేదికలో ఎవరైనా సభ్యులుగా చేరవచ్చు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలని, చదువుల్లో అంతరాలు తగ్గించాలని పౌర స్పందన వేదిక కృషి చేస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి అధ్యక్షతన పౌర స్పందన వేదిక కోదాడ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షునిగా వి.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా డి.పద్మావతి, నాగుల పాషా,




ప్రధాన కార్యదర్శిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు టీ.వీరబాబు, కోశాధికారిగా షేక్ ఖాజా మియా, కార్యదర్శులుగా చందా శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, టి.పురుషోత్తమరావు, ఏం.జనార్ధన్, ఎండి.హమీద్, జీ.వెంకటేశ్వర రెడ్డితో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, అంకతి మల్లికార్జున్, వెంకటనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**కోదాడ ప్రభాతవార్త:**



అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయినా ఇళ్ల స్థలాలను మంజూరు చేసేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి త్వరలో ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కోదాడ ఎమ్మెల్యేగా నేను, మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని, తప్పనిసరిగా మీడియా సహకారం కావాలన్నారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కోదాడను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేలా తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుల మల్లికార్జున్, రాము, లక్ష్మణ్, గోపి, గణేష్, శ్రీకాంత్, నాగరాజు, నజీర్, వెంకట్ నారాయణ, గోపాల్, మల్లయ్య, నరేష్, సత్యరాజ్, శేఖర్, బసవయ్య, దినేష్, లక్ష్మీనారాయణ, శ్రీహరి, రామారావు, సునీల్, మహిముద్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కులస్తులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**కోదాడ ప్రభాతవార్త:**


పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం స్థానికక పెరిక సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. పెరిక సంఘం గ్రామస్థాయి నుండి బలోపేతం కావాలని రాష్ట్ర నాయకత్వం పెరిక కులస్తుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రాణించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. పెరిక కులస్తులు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, కందుల కోటేశ్వరరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు,



సుంకరి అజయ్ కుమార్, పుల్లూరి అచ్చయ్య, రామినేని శ్రీనివాస్, హుస్నాబాద రాజేష్, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్ధన్, తోగరు రమేష్, రామినేని సత్యనారాయణ, కీతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మునగాల ప్రభాతవార్త:**



కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునగాల మండల వ్యాప్తంగా 52 చెక్కులు అందిచినట్లు చెప్పారు. పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్ల సమయంలో ఆదుకునేందుకు ప్రభుత్వం నగదు చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యా నారాయణ; తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెండ్షిప్ డే

**మునగాల ప్రభాతవార్త:**

ఫ్రెండ్షిప్ డే పురస్కరించుకొని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. విద్యార్థులు బ్యాండ్లు కట్టుకున్నారు. స్నేహ సంబంధమైన మాటలతో కూడిన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా సందేశాలను ఒకరికొకరు పంపుకున్నారు. చిన్న నాటి తీపి కబుర్లను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

# జయశంకర్ జయంతిని విజయవంతం చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**



ఈనెల 6న స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో సమాజ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో సమాజ చైతన్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నికల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో సమాజ చైతన్యవంతానికి అనేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కో కన్వీనర్‌గా బంగారు నాగమణి, సభ్యులుగా ఒక్క వంతుల నరసింహారావు, డివన్ స్వామి, పి.గంగాధర్ రావు, వి.మట్టారెడ్డి, ఎస్.నర్సి రెడ్డి, వి.అప్పిరెడ్డి, జూలూరు వీరభద్రం, మల్లయ్యలను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, బడుగులసాయిలు,పార్తి రామ నరసయ్య, బిక్షం, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

**నడిగూడెం,ఆగష్టు04, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో ఆదివారం ప్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఫ్రెండ్‌షిప్‌డే బ్యాండ్‌లను కట్టుకుని గిఫ్ట్‌లను అందజేసి స్నేహితుల శుభాకాంక్షలు తెలుపు కున్నారు. స్నేహినాకికులం, మతం అడ్డుకావన్నారు. స్నేహితుల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కేక్‌లు కట్ చే చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచంలో స్నేహానికి మించినది మరొకటి లేదన్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వారు మనోధైర్యాన్ని కల్పించేది స్నేహితులే నని అన్నారు. ఒకరి ఎదుగుదలకు మరొకరు సహాయపడడం స్నేహంలో ఉన్న గొప్పదనమని అన్నారు. నడిగూడెం, రత్నవరం, రామా పురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం కావడంతో స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# పోరాట ఫలితంగానే వర్గీకరణ

**నడిగూడెం,ఆగష్టు04, ప్రభాతవార్త :**

మూడు దశాబ్ధాల కాలంపాటు సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యపడిందని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాలు ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏబీసీడీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. వర్గీకరణ అమలుపై భవిష్యత్తు కార్యాచరణ చేసి ఉద్యమ ఫలాలు జాతికి అందేలా కృషి చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు. పోరాటానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్‌కార్డులను మంజూరు చేయాలి

**నడిగూడెం,ఆగష్టు04, ప్రభాతవార్త :**

ఎంతో మంది అర్హులు కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసి ఎదురుచూస్తున్నందున ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు లేని కారణంగా దూరం అవుతున్నారని అన్నారు. యేండ్ల తరబడి ధరఖాస్తులు చేసి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నప్పటికి అమలు జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండు, మూడు మాసాలుగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ అమలులో జాప్యం జరుగుతుందని అన్నారు. వెంటనే ప్రక్రియను ప్రారంభించి చేసిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే రేషన్‌కార్డులను పంపిణీ చేయాలని కోరారు.

## కంపచెట్లు తొలగించి ఇబ్బందులు తొలగించాలి

**నడిగూడెం,ఆగష్టు04, ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా వర్షాలకు గుబురుగా కంప చెట్లు పెరిగాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. సింగిల్ రహదారులకు తోడు కంపచెట్లు గుబురుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలు కురుస్తుండడంతో కంపచెట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. రహదారులపై వెళ్ళే వాహనాలకు తలుగుతున్నాయి. మూల తిరుగుళ్ళ వద్ద ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. చాకిరాల, రామాపురం, సిరిపురం, తెల్లబెల్లి, వల్లాపురం, బృందావనపురం తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా కంప చెట్లు గుబురుగా ఉండి ఇబ్బంది కలిగిస్తున్నందున అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వచ్ఛదనం ... పచ్చదనం జయప్రదం చేయండి

### నేటి నుండి గ్రామాల్లో అమలు

### సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్





సత్తుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి 9వ తేదీ వరకు మున్సిపాలిటీ మరియు గ్రామాల్లో చేపట్టనున్న స్వచ్ఛదనం .. పచ్ఛదనం కార్యక్రమానికి అధికారులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ రవి బాబు కోరారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆ దివారం మున్సిపల్ చైర్మన్ మహేష్ అ ధ్యతన జరిగిన సమావేశంలో స్వచ్ఛదనం.... పచ్ఛదనంపై అవగాహన సమావేశం నిర్వహించి నేటి నుండి ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను వారు వివరించారు. తొలి రోజు స్థానికులు, నాయకులు, ఎస్ఎస్‌జిలు, యూత్,వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహణ, ర్యాలీ నిర్వ హించడం, అలాగే ఇళ్ల నుండి వేరు చేయబడిన పలు రకాల వ్యర్ధాలను సేకరించడం, పాఠశాలలో మరియు వీధులలో పారిశుద్ధ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మరియు ప్లాస్టిక్ వాడకం పై, వాటి పట్ల జరిగే అనర్ధాలను వివరించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టల్స్, బస్టాండ్‌లు, పిహెచ్‌సిలు తదితర వాటి శుభ్రతపై అవగాహన కల్పించనున్నట్లు చైర్మన్ మహేష్, కమిషనర్ రవి బాబులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు, సెర్ప్ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా వాణి





సత్తుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా సోమవారం నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా వాణి కార్యాక్రమాన్ని నిర్వహించ తలపెట్టింది. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం జిల్లా కేంద్రమైన కలెక్టరేట్‌లో ప్రతి సో మవారం గ్రీవెన్స్‌డే పేరుతో జరిగే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్‌డే స్థానే ప్రతి సోమవారం మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించ తలపెట్టింది. ఈ మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు,, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించడానికి తహసీల్దార్లు సిద్ధమయ్యారు.

ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10. 30 నుండి మధ్యాహ్నం 1. గంట వరకు నిర్వహించే కార్యమ్రానికి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను దరఖాస్తుల రూపేనా పైన తెలిపిన సమయంలోగా తహసీల్దార్‌కు ఇవ్వాలని ఆదేశాలలో ఉన్నాయి. ఈ ప్రజా వాణి కార్యక్రమానికి వివిధ రకాల సమస్యలు ప్రజలు దరఖాస్తుల రూపేనా అందజేయనున్నడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు

సంబంధించిన అధికారులంతా తహసీల్దార్ కార్యాలయానికి హాజరవుతుండటంతో ప్రజలు ఇచ్చిన సమస్యల దరఖాస్తులు అక్కడికక్కడే ఆయా శాఖల అధికారులు పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మండల స్థాయి అధికారుల స్థాయికి మించిన పనులైతే డివిజన్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో కాని నులైతే జిల్లా స్థాయి అధికారులకు దరఖాస్తులను పంపించి సమస్యలు పరిష్కారం దిశగా ఈ ప్రజావాణి దిశగా పరిష్కరించనున్నట్లు స్థానిక తహసీల్దార్ యోగేశ్వరరావు తెలిపారు. గతంలో గ్రీవెన్స్‌డే పేరుతో ఏ సమస్య అయినా ఖమ్మం కలెక్టరేట్‌కు వెళ్లి దరఖాస్తు చేసుకునే వారని, 100 కి. మీటర్ల దూరం పనులు మానేసుకొని వెళ్లాల్సి వచ్చేదని, ప్రభుత్వం ఇప్పుడు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి ప్రజల ముంగిటే ప్రతి సోమవారం ఏర్పాటు చేయ తలపెట్టడంతో ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపేనే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అం దజేసి మళ్లీ రోజు వృధా కాకుండా వారి వారి పనులు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులు బాటు కల్పించడం జరిగింది. ఈ అవకాశాన్ని మండల స్థాయిలోని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ యోగేశ్వరరావు కోరుతున్నారు.

# శివాపురం - చిన్నంపేట మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మించండి

### ఏపి మంత్రి పార్థసారథితో

### మాట్లాడిన మంత్రి తుమ్మల



సత్తుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలంలోని శివాపురం మరియు ఎన్టీఆర్ జిల్లా చిన్నంపేట గ్రామాల మధ్యలో హైలెవల్ బ్రిడ్జి నిర్మించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని

ఆంధ్ర ప్రదేశ్ ఆర్ అండ్ బి శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ ద్వారా వివరించారు. చింతలపూడి మండలం శివాపురం గ్రామంలో గుత్తా సత్యనారాయణ స్వగృహానికి ఆదివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా శివాపురం -చిన్నంపేట గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. ఈ రెండు గ్రామాల మధ్యలో వర్షాకాలం సమయంలో వరద ఉధృతికి బేతిపల్లి పెద్ద చెరువు నుండి తమ్మిలేరు ప్రాజెక్టురు ఈ రె ండు గ్రామాల మధ్య ఉన్న ఈ కాలువ ద్వారా ఉండే వరద ఉధృతి వల్ల ఇక్కడ లోలెవల్ బ్రిడ్జి ఉండటం వల్ల ఈ వరద ఉధృతి వల్ల రాకపోకలు నిలిచిపోతున్నాయని, దీని స్థానంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తే పై గ్రామాల ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులు ఉండవని వారు మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. ఎ ంతో కాలం నుండి ఈ వాగు ప్రభావంగా ఈ గ్రామాల ప్రజలతో పాటు దిగువ ప్రాంతాల ప్రజలకు ఈ వ రద నీటి వల్ల ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా ఈ రెండు గ్రామాల మధ్య మానికి ఈ కాలువపై హైలెవల్ బ్రిడ్జ అవసరమని ఏపి మంత్రి పార్థసారథికి ఫోన్ ద్వారా మంత్రి తుమ్మల వివరించడం జరిగింది. మంత్రి తుమ్మల చెప్పిన విషయాన్ని ఏపి మంత్రి పార్థ సారథి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల వెంట పార్టీ ప్రముఖులు పాకాలపాటి శ్రీనివాసరావు, దొడ్డా ప్రసాద్, సాయిబాబు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వజీరాబాద్, ముల్కలకాలువ మేజర్‌లకు నీటి విడుదల

మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభవాతవార్త

నాగార్జునసాగర్ ఎడమకాలువ మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వజీరాబాద్, ముల్కలకాలువ మేజర్‌ల వద్ద మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నీటిని విడుదల చేశారు.

# నేరాలు-దారుణాలు

## ఫోక్సో కేసు నమోదు

తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త

ఇంటి ముందు ఆరు సంవత్సరాల మైనర్ బాలిక ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ విద్యార్థి ఇంట్లోకి తీసుకువెళ్ళి అత్యాచారయత్నం చేస్తుండగా బాలిక కేకలు వేయడంతో ఇంటి పక్కల వారు వెళ్ళి చూడగా నిందితుడు పరారయ్యాడు. వివరాల్లోకి వెళితే.. వెంగన్నపేట పంచాయితీ శివారు వెంకట్రాముని తండాకు చెందిన మాళోతు వినోద్ (15) అనే విద్యార్థి ఆరు సంవత్సరాల బాలిక ఆడుకుంటుండగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో బాలికను ఎత్తుకుని వెళ్ళి అత్యాచారయత్నానికి సిద్ధమవుతుండగా బాలిక కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు చేరుకునే లోగా నిందితుడు పరారయ్యాడు. బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిమెంట్ పరిశ్రమల కార్మిక

### కుటుంబాలకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో ఆదివారం జరిగిన మండల స్థాయి సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమావేశంలో సీఐటియు జిల్లా నాయకులు, మండల సిపిఎం కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమల్లో కాంట్రాక్టర్ల పరిధిలో పని చేస్తున్న కార్మిక ఉద్యోగులందరికీ నెలకు రూ.36 వేల చొప్పున న్యాయ పరమైన వేతనాలు ఇవ్వాలని, కార్మిక కుటుంబాల సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కార్మి క సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు తండా కార్యదర్శిగా షేక్ మోసిన్

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండలంలోని ఎరగట్టు తండా గ్రామ పంచాయితీలో బదిలీపై నూతనంగా వచ్చిన షేక్ మోసిన్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. మంగలికుంటతండా గ్రామ పం చాయితీలో నాగలక్ష్మి, నల్లబండగూడెం గ్రామపంచాయితీకి బండి రామకృష్ణ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ప్రజా ప్రతి నిధు లు అన్ని పార్టీల ముఖ్య నాయకులు నూతనంగా బాద్యతలు చేపట్టిన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతినిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండా లని, ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కార్యదర్శులు సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్య క్రమాలలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు



సత్తుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:

సత్తుపల్లిలో ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా యువతీ, యువకులు

పెద్దలు సైతం స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువత, పెద్దలు, చిన్నారులు సైతం తమ చిన్ననాటి అనుభవాలను నెమరవేసుకుంటూ కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ ఇంటి వద్దకు యువతీ, యువకులు చేరుకొని శ్రీనివాస్‌కు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టి స్నేహాన్ని వదులుకోవద్దని శుభాకాంక్షలు తెలియజేశారు .






# గోదావరి ముంపు వాసులకు శాశ్వత పరిష్కారానికి కృషి

**-మైదాన ప్రాంతాల్లో ఇళ్ళ ఏర్పాటుకై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ప్రతి ఏడాది గోదావరి వరదల వల్ల తీవ్రంగా నష్టపోతున్న మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని ముంపు వాసులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సాయంత్రం బూర్గంపహాడ్‌లోని గోదావరం ముంపు ప్రాంతాలైన అంబేద్కర్ కాలనీ, కొల్లు వీరబ్రహ్మం కాలనీలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గోదావరి వరదల వల్ల ప్రతి సంవత్సరం తాము అనేక విధాలుగా నష్టపోతున్నామని, ఈ ప్రాంతం ముంపుకు గురువుతుందని, తామను ఈ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి తరలించాలనే అనేక యేళ్ళుగా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని, మీరే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు స్థానికులు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. బూర్గంపహాడ్‌లో గోదావరి వరద ముంపు గురయ్యే ప్రాంతాలపై తనకు అవగాహన ఉందని ఆయన అన్నారు. గోదావరి వరదల వలన నష్టపోతున్న పేదలు ఆంతాన్ని వదిలి వెళ్ళి వేరే ప్రాంతాలకు వెళితేనే ఈ సమస్యకు పరిష్కారం ఉటుందని ఆయన అన్నారు. దంతో ఏకీభవించిన ప్రజలు తాము ఈ ప్రాంతాన్ని వదిలి వేరే ప్రాంతానికి వెళ్తామని మైదాన ప్రాంతాలలో తమకు ఇళ్ళ స్థలాలు కేటాయిస్తే తామందరం వెళ్ళడానికి సిద్ధమేనని ప్రజలు పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇక్కడి నుంచి మైదాన ప్రాంతాలకు వెళ్ళాలని ఉన్న వారందరికి అక్కడ ఇళ్ళ స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేశ చరిత్రలోనే రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, ఎంపీవో పవన్, ఎస్సై రాజేష్, గ్రామపంచాయతీ ఈవో సమ్మయ్య, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర్గంపహాడ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందా నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భజన సతీష్, భజన ప్రసాద్, మహిళా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, దాసరి సాంబ, చిప్పారాజు, బూత్ కన్వీనర్ అలవాల దుర్గాప్రసాద్, కో.కన్వీనర్ నందిపాటి పండు, నాయకులు ఇసంపల్లి సురేష్, కేసుపాక సీతారాంబాబు, గొడ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

*సారపాక, ప్రభాతవార్త :*



సారపాక పట్టణ, చుట్టుపక్కల గ్రామాలలో ఆదివారం ప్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఫ్రెండ్‌షిప్‌డే బ్యాండ్‌లను కట్టుకుని గిఫ్ట్‌లను అందజేసి స్నేహితుల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహానికి కులం, మతం అడ్డుకావన్నారు. స్నేహితుల దినోత్సవ ప్రాధాన్యతను వివరిం చారు. కేక్‌లు కట్ చే చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచంలో స్నేహానికి మించినది మరొకటి లేదన్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వారు మనోధైర్యాన్ని కల్పించేది స్నేహితులేనని అన్నారు. ఒకరి ఎదుగు దలకు మరొకరు సహాయపడడం స్నేహంలో ఉన్న గొప్పదనమని అన్నారు. అదేవిధంగా చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సర్వేశ్వరరావు, శేఖర్, సాంబ, క్రాంతి, యేసుపాదం, యేసు, దాసరి వెంకట్, పాల్గొన్నారు.

## ఏఐసీసీ మైనార్టీ సెల్ చైర్మన్ కలిసిన మహ్మద్‌ఖాన్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఢిల్లీలోని అక్బర్‌రోడ్డులోని ఏఐసీసీ కార్యాలయంలో ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్‌ను భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీసీసీ సెల్ చైర్మన్ మహమ్మద్‌ఖాన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ముస్లీం మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 3003కోట్లు కేటాయించిందని వివరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ ఖాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కలకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారని మహమ్మద్‌ఖాన్ పాత్రికేయులకు తెలిపారు. మహమ్మద్‌ఖాన్ వెంట కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్‌తాజుద్దీన్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎస్కె అక్బర్‌అలీ, జగిత్యాల్ జిల్లా చైర్మన్ సిరాజ్ మన్సూర్, సైపుల్లా ఖలీద్, శిరాజ్ అజీజ్, సలీం, జఫర్, షరీఫ్, ఫయాజ్, హుస్సేన్, 15 జిల్లాల చైర్మన్‌లు ఉన్నారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపైకి టాక్టర్‌లు వెళ్లకుండా చర్యలు చేపట్టాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దమ్ము చక్రాలతో ట్రాక్టర్‌లు రోడ్లపై వెళ్తూ రోడ్లను ధ్వంసం చేస్తున్నాయని అట్టి వాహనాలను అదుపు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నడికుడి నుంచి బీ.కొత్తగూడెం వరకు నిర్మించిన కొత్త రహదారిపై దమ్ము ఇనుప చక్రాలతో ట్రాక్టర్‌లను నడుపుతున్నారని, వాటి వల్ల నూతన రహదారి ధ్వంసం అవుతుందని, అలాగే మండలంలోని అనేక గ్రామాల్లో ట్రాక్టర్ యజమానులు నిర్లక్ష్యంగా ఇనుప దమ్ము చక్రాలతో రోడ్లపై తిప్పుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన రహదారిలు ధ్వంసం అవుతున్నాయని, తక్షణమే అటువంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సాకేతపురిలో అమావాస్య అన్నప్రసాద వితరణ

*సారపాక, ప్రభాతవార్త :*

ఆదివారం ఆషాఢ అమవాస్య సందర్భంగా సాకేతపురం ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి కాశీ అన్నపూర్ణ రామలింగేశ్వర స్వామికి, జంట నాగ దేవతలకు (సుబ్రహ్మణ్యస్వామి) సాకేతపురం ఆంజనేయస్వామి వారికి ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా, సత్సంగం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ఆకుపూజా కార్యక్రమాన్ని అర్చకుడు శివసాయికుమార్‌శర్మ వైభవంగా నిర్వమించారు. అనంతరం ఆషఢ మాస విశేషం, గోమహ్యం గురించి ప్రవచనములను పప్పు శర్మ వినిపించారు. తదానంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 250 మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి కమిటీ సభ్యులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ఎం.సతీష్, ఎం.సుబ్బారావు, వెంకటేశ్వర్లు ,గోపి, కిషోర్, రాంప్రసాద్, బీ.సురేష్, సత్తిబాబు, రాంబాబు, గోవిందరెడ్డి, రామకృష్ణ, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాయంకు ఘనసన్మానం పలికిన యూత్ కాంగ్రెస్

**-ముంపు ప్రాంతాలను పరిశీలించిన పాయం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల పర్యటనకు విచ్చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు భజన ప్రసాద్ నేతృత్వంలో ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బూర్గంపహాడ్ గ్రామంలోని బైక్ ర్యాలీ నిర్వహించారు. ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాలను రోడ్లను పరిశీలించారు. ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె వెంకన్న, శనగ కిషోర్, దేగల భద్రం, పిచ్చిరెడ్డి, చిర్రా నానియాదవ్, గోనెల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు బ్లాక్‌లను సింగరేనికి అప్పగించాలి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




బొగ్గు బ్లాక్‌ల వేలంను ఆపి సింగరేణికే బ్లాక్‌లను అప్పగించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య, భవన్‌లో ఆ పార్టీ జిల్లా నాయకుడు వంశీకృష్ణ అధ్యక్షతన దుమ్ముగూడెం మండల సీపీయం పార్టీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. సింగరేణి బొగ్గు, ప్రజల హక్కు అని సింగరేణి ప్రైవేటు వ్యక్తులకు అమ్మకం కేవలం సింగరేణి కార్మికులకే కాదని, వారిపై ఆధారపడిన కుటుంబాలు, చిరువ్యాపారులపై ఈ ప్రభావం ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి సంస్థలు నిర్వహించడం బీజేపీ వర్గ స్వభావం అని, ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ ఆస్తులను అప్పజెప్పడం బీజేపీ వ్యూహాత్మకమని, తెలంగాణ రాష్ట్ర నుంచి బీజేపీగా గెలిచిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బొగ్గును ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి పూనుకున్నారని ఆయన విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొనడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్వంద వైఖరికి నిదర్శనం అని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం తక్షణమే బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలని ఈ డిమాండ్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అఖిల పక్షం పార్టీలను కేంద్రం వద్దకు తీసుకుని వెళ్ళి సింగరేని సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన హితవు పలికారు. బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలని, సీపీయం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా బొగ్గు పరివాహక ప్రాంతాలలో బస్సు యాత్ర కొనసాగుతుందని, సోమవారం ఆ యాత్ర కొత్తగూడెం చేరుకుని ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు, సభకు ముఖ్య అతిథిగా సీపీయం మాజీ ఎంపీ విజయరాఘవన్‌తో పాటు సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రజలు ప్రజాస్వామిక వాదులు హాజరవ్వనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, సోడి రాంబాబు, వాగే ఖాదర్‌బాబు, మహ్మద్‌భేగ్, సోయం నాగమణి, కాక కృష్ణ, దొడ్ల సాయిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిపై కూనంనేని ప్రత్యేక నజర్

- రూ.1.36 కోట్ల నిధులతో ఆస్పత్రి అభివృద్ధి సౌకర్యాల కల్పనకు శ్రీకారం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక- తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో రూ.1.36 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుదయత్ సరఫరాకు సంబంధించిన మరమ్మతులకు రూ.38 లక్షలు కేటాయించారు. ఆస్పత్రి మరమ్మతులు, డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్, ఐసీయూ గదులు పూర్తి స్థాయి మరమ్మతులు, సౌకరానయల కల్పనకు రూ.50 లక్షలు, పారిశుధ్య పనుల పరిష్కారానికి డ్రైనేజీ నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ.48 లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం కానున్నాయి. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ.48 లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తానని కూనంనేని తెలిపారు.



# ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్

కొత్తగూడెం, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లోని ప్రజలు విష జ్వరాలబారిన పడ్డారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయాలని, అదే విధంగా రైతులకు ఎటువంటి శరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద రైతులకు కూలీలకు కౌలు రైతులకు పెట్టుబడి సాయం తక్షణమే అమలు చేయాలని, వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానపరిస్తే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దళితులకు, గిరిజనులకు అనేక పథకాలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మూడవసారి ప్రధానమంత్రి అయిన మోదీ రాబోయే రోజుల్లో భారతదేశంలో అన్ని రంగాల్లో అభివృద్దినద చెందిన దేశంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్తే రాబోయే 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మీ, కుంజా ధర్మా, చిలుకూరి రమేష్, తాటిపాముల ఐలయ్య, మదవి రవి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, గుగులోత్ రాంచందర్ నాయక్, బైరి నిర్మల, పోడియం బాలరాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.




# కారుకొండ - పోస్టాఫీస్ సెంటర్ బైపాస్‌రోడ్డు మరమ్మతులు చేపట్టండి

## - సింగరేణి సీఎండీని కలిసి రిప్రజెంటేషన్ అందించిన కూనంనేని

కొత్తగూడెం, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వాన్నంగా మారిన ఇల్లెందు ఆర్అండ్‌బీ రోడ్డును కలిపే కారుకొండ - పోస్టాఫీస్ వరకు ఉన్న సింగరేణి రోడ్డును తక్షణమే పునర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టాలని సింగరేణి సీఎండీ బలరాంను కొత్తగూడెం ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి భవన్‌లో సీఎండీని కలిసిన కూనంనేని వినతి పత్రం అందించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం వందలాదిగా బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్టు నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. తన ప్రతిపాదనపై సీఎండీ సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరి చేసి రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. అదే విధంగా అధ్వాన్నంగా ఉన్న పాల్వంచ - దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఎమ్మెల్యే కూనంనేని ఆదేశించారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ కూరా శ్రీధర్ అన్నారు. ఈ రోజుల్లో ఒక్కరోజు ఉపవాసం చేయాలంటేనే చాలా కష్టం లాంటిదని, అలాంటిది 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులు అయినా పొట్టి శ్రీరాములు పేరు మార్పు చేయడం చాలా బాధాకరమన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు ఆమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు, ఆ మహనీయుడు జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టుకొని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారిని సముచిత రీతిలో గౌరవించుకున్నామన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదని, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని, అందులో ఎంత మాత్రము సందేహం లేదని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేటి ప్రజావాణి రద్దు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు4 - (ప్రభాతవార్త): నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొంటున్నందున సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు కలెక్టరేట్‌కు రావొద్దని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ముస్లీం ఖబరస్తాన్‌కు కేటాయించిన స్థలాన్ని స్వాధీనపర్చాలి




కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): కొత్తగూడెం పట్టణంలోని ముస్లీం ఖబరస్తాన్‌కు అలాగే చుంచుపల్లి మండలంలో ముస్లీం ఖబరస్తాన్‌కు కేటాయించిన స్థలాలను వెంటనే ముస్లీం సమాజానికి స్వాధీనం చేయాలని అహెలే సున్నత్వల్ జమాత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం ప్రభుత్వాన్ని కోరారు. సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కరీం మాట్లాడుతూ... గత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చొరవతో ఈ రెండు ప్రాంతాల్లో కేటాయించిన ఖబరస్తాన్ స్థలాలకు సంబంధించిన ప్రొసీడింగ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిందని, కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్న ఈ ప్రొసీడింగ్స్‌ను వెంటనే ముస్లీం సమాజానికి అప్పగించాలని, తద్వారా రెండు ప్రాంతాల్లో ముస్లింల గ్రేవ్ యార్డు సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ ఖాద్రీ, ఖమర్, హుస్సేన్ ఖాన్, షమీుద్దీన్, కీమత్ మియా, షేక్ నయీం, చిష్తీ, అడ్వకేట్ సాధిక్‌పాషాలు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న 'తోట'

## - జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మూడేళ్లు పూర్తి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 4 - (ప్రభాతవార్త): మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలుస్తూ మహిళా కాంగ్రెస్‌ను జిల్లాలో ఒక శక్తిగా తయారు చేసిన ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న ప్రముఖ పాత్ర పోషించారు. పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా కానీ కాంగ్రెస్ పార్టీ ఆదేశించన కార్యక్రమాలను తూచాతప్పకుండా చేస్తూ బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలను నిర్బంధాలను, అణిచివేతలను, అక్రమ కేసులను ఎదురొడ్డి నిలిచి మహిళా కాంగ్రెస్ 240 కార్యక్రమాలను ఈ మూడు సంవత్సరాల కాలంలో చేపట్టిన మహిళా కాంగ్రెస్‌కు ఎనలేని గౌరవాన్ని తీసుకొచ్చారు. ఆమె మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్ళు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## వీధిలైట్లు లేక ప్రజల ఇక్కట్లు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**



మండల కేంద్రం నుంచి హమాలీకాలనీ వెళ్లే రోడ్డులో వీధిలైట్లు లేక రోడ్డు మొత్తం చీకటిమయంగా మారింది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హమాలీకాలనీ వరకు నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వీధిలైట్లు వెలుగక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో ఫారెస్టు ఉండటం వల్ల చిమ్మచీకటిలో పాములు తేళ్లు తిరుగుతూ ఉండటం వల్ల పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిత్యం వందలాది మంది వివిధ పనులమీద కొత్తగూడెం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో ఈ రోడ్లపై మందుబాబులు జల్సాలు చేస్తూ వచ్చిపోయే ఆడవారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ కోరుతున్నారు.

## శ్రీధర్ ఆధ్వర్యంలో అనాథ శరణాలయానికి చేయూత



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉంటున్న స్నేహలత - సంధ్యలత అనాథ శరణాలయంలోని చిన్నారులకు అవసరమైన నిత్యావసరాలను కూరా బాలకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం అందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా కలిసిమెలిసి మంచి స్నేహితులుగా ఉండాలని, మీరందరూ అన్యోన్యత స్నేహం భావితరాల వారికి ఆదర్శంగా ఉండాలని, ఉన్నతమైన విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శరణాలయం నిర్వాహకులు కొమరయ్య, రాజు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మంటూ యువకులపై దాడి

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**




తాము పోలీసుమంటూ యువకులపై రీల్స్ తీసుకుంటున్న యువకులపై దాడి చేసిన సంఘటన కొత్తగూడెం టూటౌన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన టూటౌన్ ఎస్సై కథనం ప్రకారం పూర్తి వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం పెనగడప పంచాయతీ సమీపంలో కొత్తగూడెంకు చెందిన రీల్స్ తీసుకుంటున్నారు. అయితే వారి వద్దకు కారులో వచ్చిన వారు తాము టూటౌన్ పోలీసులమంటూ భయభ్రాంతులకు గురి చేశారు. కారులో నుంచి వచ్చిన ఆరుగురు యువకులు తమపై దాడికి దిగారని సదరు యువకులు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. దీనిపై టూటౌన్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అసలు దాడి చేసిన వారు ఎవరు, ఎందుకు దాడి చేశారనే పూర్తి వివరాలు విచారణలో వెల్లడికానున్నాయి. కారును స్వాధీనం చేసుకున్నామని, దాడి చేసిన వారు పరారీలో ఉన్నారని, పూర్తి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కార్యాలయం ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు తరలిరావాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బాబూక్యాంప్ ఏరియాలో నూతనంగా నిర్మించిన సీపీఐ కార్యాలయం రజబ్ ఆలీ భవన్, చంద్ర సత్యనారాయణ, సీత మనోహర్ మెమోరియల్ మీటింగ్ మాల్ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 6న చేపట్టనున్నామని, పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. ఆదివారం చుంచుపల్లి మండలంలోని శ్రీరామా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీపీఐ జాతీయ



కార్యదర్శి డాక్టర్ నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భాగం హేమంతరావుతో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, తోట రాజు, నాగేశ్వరరావు, కృష్ణయ్య, జకరయ్య, సుధాకర్, రాంజీ, ప్రసాద్, సయ్యద్, భాగం మహేశ్వరరావు, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురంలో పాలాభిషేకం



**పాల్వంచ రూరల్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురంలోని సుప్రీంకోర్టులో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ఇచ్చిన తీర్పును హర్షిస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పాండురంగాపురం అంబేద్కర్ కాలనీల్లో ఆదివారం డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావును ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయనను శాలువతో సత్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎంఆర్‌పీఎస్ నేత మందా కృష్ణ మాదిగ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ ప్రక్రియను వెంటనే మొదలుపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి శ్రీను, వెంకటేష్, దగ్గుపాటి అనూష, రాములు, అప్పికట్ల దిలీప్, మైనేని వెంకటేశ్వరరావు, చౌగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేయాలి : మంత్రి తుమ్మల

**పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**



పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగుల గూడెం వరకు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంటలను వెంటనే పూడ్చి మరమ్మతులు చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సీతారామా ప్రాజెక్టు పంప్ హౌస్ 2 పరిశీలనకు వెళ్తున్న ఆయన పాల్వంచలో కొద్దిసేపు ఆగారు. దీంతో ప్రజలు, మీడియా ప్రతినిధులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## డ్రగ్స్ అవేర్నెస్‌పై అవగాహన



**పాల్వంచ క్రైం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

ప్రజలు మత్తుకు బానిసలు కావొద్దని, గంజాయిని సేవించవద్దని కోరుతూ వాటి వల్ల కలిగే అనారోగ్యసమస్యలపై ప్రజలకు తెలియజేసేలా పోలీసులు వినూత్న రీతిలో చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు పాల్వంచ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్ ఆవరణలో సీఐ, ఎస్సైలు అందరూ కలిసి పోస్టర్లు అతికించారు. ప్రజలకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చుచేయొద్దు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేయాలని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన చేసినందుకు నిరసన తెలియజేస్తూ ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అందరూ పొట్టి శ్రీరాములు వినరగహం వద్దకు వెళ్లి మీరు చేసిన త్యాగానికి మీ పేరు మీద ఉన్న యూనివర్సిటీ పేరును మార్చాడానికి నిర్ణయం తీసుకున్నారని ఆవేదన తెలిపారు. అక్కడి నుంచి మహాత్మాగాంధీ విగ్రహం దగ్గరకు వెల్లి ఆంధ్రరాష్ట్రం రావడానికి కారణమైన మహనీయుడు పొట్టి శ్రీరాములు పేరు ఉన్న తెలుగు యూనివర్సిటీ పేరు మార్చే ఆలోచన వచ్చినందుకు ఇది కరెక్టు కాదని వినతి పత్రం గాంధీ విగ్రహానికి ఇచ్చారు. తర్వాత ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా శాస్త్రీ బొమ్మ వద్ద వ్యాపారులు ఫ్రెండ్స్ అందరూ స్నేహితులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ చేతులకు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ మండల అధ్యక్షుడు చలువాది ప్రకాష్, టౌన్ అధ్యక్షుడు తాటికొండ సురేష్, పెండ్యాల సతీష్, కొప్పరపు రాము, బచ్చు శ్రీనివాస్, చిరునోముల ప్రసాద్, సంక రవి, వందన శ్రీనివాస్, గణేష్, అనీల్, రవి, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, గర్రె శివ, గిరిధర్, నర్సింగ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాష్‌పాండ్ టెండర్లలో గిరిజనేతరులకు కూడా అవకాశం కల్పించాలి



**పాల్వంచ టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

టీజీ జెన్కో, కేటీపీఎస్ పాల్వంచ యాష్ పాండ్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టెండర్లపై ఎస్టీ కులానికి సంబంధించిన ముగ్గురు వ్యక్తులు తెలంగాణ హైకోర్టులో కేసు వేశారని, ఆ కేసును పరిశీలించిన గౌరవ కోర్టు ఆ ముగ్గురు వ్యక్తులకు కేటీపీఎస్ పక్కన ఉన్న కరకవాగు, సూరారం గ్రామాలకు చెందిన వారమని, తాము కూడా కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్నామని గిరిజనేతర కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గౌరవ కోర్టు కేసు నంబర్ 11261 ఆఫ్ 2023 వారికి పిటీషన్ వేసి పాండ్‌యాష్ బాటమ్ యాష్, ఫ్లై యాష్‌ను లిఫ్టింగ్ చేసుకునేందుకు ఆర్డర్లు తెచ్చుకోవడం జరిగింది. ఇదే కాలుష్య ప్రభావిత ప్రాంతాలైనటువంటి ప్రశాంత్‌నగర్, కరకవాగు, పునుకుల, పాండురంగాపురం, సూరారం, కరకవాగు గ్రామాలకు చెందినటువంటి తమకు కూడా ఓసీ, బీసీ, ఎస్సీలకు యాష్ లిఫ్టింగ్ కోసం ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్లు ఎస్‌కే సలీం, వైవీ రెడినడ, నాగేంద్రబాబు, కిషోర్, సీతారాములు, శ్రీనివాసరెడ్డి, రాజు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్ నారాయణ, విశ్వనాథంలు పాల్గొన్నారు.

# పాలకులతీరుతో.... అన్యాయమవుతున్న అన్నాయిపాలెం

**-ఈ దళిత గ్రామానికి సంక్షేమ పథకాలన్నీ దూరమే....- శివారు గ్రామంగా మున్సిపాలిటీలో గ్రామం**

**- జిల్లా వాసులే ఐనా ఆంధ్రాలోనే 'ఉపాధి'-'దేశినేనిపాలెం'లో కలపాలని గ్రామస్తుల విన్నపం**

*ప్రభుత్వం గ్రామాల అభివృద్దికి, పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి చేస్తున్నామని ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ఈశివారు గ్రామానికి అందక ఏళ్లు గడుస్తున్నాయి. ఉన్నవారంతా దళితులే అయినప్పటికీ వీరికి సంబందించి ఇక్కడ ప్రత్యేకమైన అభివృద్ధి ఏమీ లేదు. వ్యవసాయకూలీలుగా జీవనం సాగిస్తున్న ఈకుటుంబాలకు గ్రామీణ ఉపాధిహామీపథకం అందనిద్రాక్షే. ఉండే నివాసప్రాంతం తప్ప నడిచే దారికూడా ఆంధ్రారాష్ట్రానిదే... బతుకుదెవురు కోసం ఆప్రాంతాన్నే నమ్ముకుంటున్నారు. ఈశివారుగ్రామం ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో మడుపల్లి గ్రామపరిధిలో ఉంది.పక్కనే దేశినేనిపాలెం పంచాయితీ ఉన్నా ఈగ్రామాన్ని మున్సిపాలిటీలో ఉంచడంతో మున్సిపాలిటీ కేంద్రానికి వెళ్ళాలంటేనే సరైనదారిలేక 7 కిలోమీటర్లు చుట్టు తిరిగి పోవాల్సిన దుస్థితి....పంచాయితీలో విలీనం చేసి తమ బతుకుల్లో మార్పుతేవాలని ప్రజలు కోరుతున్నారు.*

మధిర,ఆగస్టు 4 ప్రభాతవార్త

శివారు గ్రామాల అభివృద్ధిపై అధికార యంత్రాంగం చూపుతున్న సవతి ప్రేమతో గ్రామస్తులు తమకున్న సమస్యలను చెప్పుకోలేక, వాటి పరిష్కారానికి కృషిచేసే నాధుడు లేక ఇబ్బందులు పడుతున్న దుర్భర దుస్థితికి నిలువుటద్దం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మడుపల్లి పంచాయితీలోని శివారు గ్రామం అన్నాయిపాలెం. కృష్ణా-ఖమ్మం జిల్లాల



సరిహద్దుగా ఉన్న గ్రామంలో సుమారు 100మంది జనాభా, 60కిపైగా ఓటర్లు కలిగిన ఈగ్రామంలో నివసిస్తున్న వారంతా పేద బడుగు,బలహీన వర్గాలవారే కావడం గమనార్హం.

**మున్సిపాలిటీకి వెళ్ళాలంటే అష్టకష్టాలే :** పక్కనే దేశినేనిపాలెం గ్రామపంచాయితీ ఉన్నప్పటికీ సుమారు 8కిలోమీటర్ల దూరంలో ఉన్న మడుపల్లి గ్రామపంచాయితీలో అన్నాయిపాలెం శివారు గ్రామంగా తొలినుండి కొనసాగడం ఈగ్రామస్తులు పడుతున్న అవస్థలకు తొలి అంకంగా చెప్పవచ్చు.ఎఎన్ఎం కూడా నెలకోమారు మాత్రమే గ్రామానికి రావడం జరుగుతుందని, ఏపని కావాలన్నా తాము మడుపల్లి గ్రామానికి వెళా ్ళలంటే పడే ఇబ్బంది కంటే ఓటెయ్యాలన్నా చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఉన్న ఈగ్రామంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా గాలివాటుగా ఎవరైనా పట్టుభట్టి చేస్తే తప్ప గుర్తించని దుస్థితి.

**'ఉపాధి' ఊసే గ్రామాని లేదు :** గ్రామాలలోని కూలీలకు వలసలను దూరం చేసి ఏడాదికి 200రోజులు కూలీని కల్పించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న జాతీయ ఉపాధిహామీ పథకం మున్సిపాలిటీలో విలీనగ్రామంగా ఉండడంతో ఈగ్రామంలోని కూలీలకు మాత్రం నేటికీ అందనిద్రాక్షే అంటే అతిశయోక్తికాదేమో.

**గ్రామస్తుల ప్రధాన సమస్యలు ఇవే :**



తాగునీటికి పక్కనే ఉన్న జొన్నలగడ్డ పంచాయితీ నీటిపై ఆధారపడాల్సిందే. ఇటీవలి గ్రామంలో వేసిన బోర్‌తో వచ్చే నీరు తాగేందుకు ఉపయోగపడని పరిస్థితి. గ్రామంలో పలువురు వృద్ధులు, వితంతువులు, పంచానికే పరిమితం అయినవారు ఉన్నా వారికి 'ఆసరా' అందక ఏళ్ళుగడుస్తున్నాయి. అంతర్గత రహదారులున్నా అవి ముళ్ళకంపలు, చెట్లతో నిండిపోవడంతో నడిచేందుకు వీలులేని పరిస్థితి. గ్రామంలో ఉన్న ప్రాథమికపాఠశాల మరమ్మత్తుకు గురవగా,తెరిచే పరిస్థితి లేదు. ఇక ఎస్సీగ్రామాల అభివృద్ధికి సంబందించి ప్రత్యేక నిధులతో ఈప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు మృగ్యమేనని చెప్పవచ్చు. గ్రామంలో పలువురు విద్యావంతులు ఉన్నా వారికి కూడా ఉపాధిలేని పరిస్థితితో ప్రత్యామ్నాయాల వైపు దృష్టి పెడుతున్నారు.

**దేశినేనిపాలెంలో కలపాలి :** మడుపల్లి పంచాయితీలో ఉన్న తమగ్రామాన్ని పక్కనే కిలోమీటర్‌దూరంలో ఉన్న దేశినేనిపాలెం గ్రామపంచాయితీలో విలీనం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రత్యేకంగా తమ గ్రామాన్ని ఇప్పటికైనా గుర్తించి సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహిళను కాపడిన రెస్క్యూటీం

మధిర,ఆగస్టు4ప్రభాతవార్త



మతిస్థిమితం లేని ఓమహిళ రైలుపట్టాలపై పరిగెడుతూ వెళుతుండడాన్ని గుర్తించి నిలువరించేందుకు ప్రయత్నించిన వారిని గాయపరిచి వెళుతున్న ఆమెను రెప్పపాటులో రైలుఢీకొట్టే ప్రమాదం నుండి కాపాడిన సంఘటన ఆదివారం మధిరలో జరిగింది. మధిర జిఆర్‌పి రైల్వే స్టేషన్ పరిధిలోని బయ్యారం గేటు ప్రాంతంనుండి ఓ మహిళ పట్టాలపై ఎదురుగా పరిగెడు తూ వస్తోంది. దీనిని గమనించిన స్థానికులు ఆపేందుకు యత్నించినా అమె తప్పించుకుని ఆత్మహత్య చేసుకునే ఆలోచనతో పరిగెత్తింది. దీంతో రైల్వేజిఆర్‌పి పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఆర్‌కెఫాం దేషనన రెస్క్యూటీం సభ్యులు రామకృష్ణతో కలిసి ఆమెను సుమారు 3 కిలోమీటర్లు ట్రాక్‌పై వెళ్ళి ప్రమాదం నుండి కాపాడారు. తమ ప్రాణాలకు సైతం తెగించి భయానకంగా అతి సమీపంలోకి వచ్చి గూడ్స్ నుండి రెప్పపాటులో ఓ మహిళను ప్రమాదం నుండి కాపడడం తో దీనిని చూసిన వారు ఊపిరిపీల్చుకున్నారు. ఆమెను కాపాడిన రైల్వేసిబ్బంది. రెస్క్యూటీంసభ్యులను అభినందించారు. కాపాడిన మహిళను తమవెంట తీసుకువచ్చి ఆసుపత్రిలో చేర్పించినట్లు వారు తెలిపారు.

## ముత్యాలమ్మ దేవాలయాభివృద్ధికి కృషి చేస్తా

మిర్యాలగూడ అగస్టు 4 ప్రభాతవార్త

ముత్యాలమ్మ దేవాలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు నేర్మటి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ తల్లి దేవస్థానానికి నూతన కమిటీ .గౌరవ అధ్యక్షులుగా నూకల వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దోమలపల్లి సైదులు, అకారపు శ్రీదేవి, మల్గిరెడ్డిప్రతాప్‌రెడ్డి, మిరియాల కోటేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శిగా గుమ్మడవెల్లి వేణు ఎన్నికయ్యారు.

## తొలి ప్రయత్నంలోనే గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం

మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త

తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి, క్రమశిక్షణ, పట్టుదల, అత్మ విశ్వాసంతో తొలి ప్రయ ్ంత్నంలోనే అనుకున్న లక్ష్యా న్నిసాధించారు దారం అఖిల. వివం ాల్లోకెళ్తే మిర్యాలగూడ మండల బి.అన్నారం గ్రామానికి చెందిన దారం పండరి-పద్మ దంపతుల కువ ార్తెఉ స్మానియా ఇంజనీరింగ్ కళా శాల లో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్దమయ్యారు. తొలి ప్రయత్నంలోనే ఇటీవలప్రకటించిన ఎఈఈ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖలో ప్రజా అరోగ్య విభాగంలో సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఉద్యోగం సాధించారు. త్రిపురారం మండలం మాటూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాద్యాయుడిగాపనిచేస్తున్న తండ్రి పండిరితో పాటు పలువురు అమె ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త

ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిసర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. అదివారం యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం భవనం మిర్యాలగూడలో పధోన్నతి పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన చిమట మదార్‌యాదవ్, పధోన్నతి పొందిన కొండ లింగయ్య,పసుల కాశీయాదవ్, చిర్ర మల్లయ్య, కుర్ర బిక్షం, సాయిబాబా, నాగరాజు, చిమట సైదమ్మ, గొట్టే నాగేంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొదిల వెంకన్నయాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి అర్వ అశోక్, డొంకల వెంకటేశ్వర ్లు,పట్టణప్రధానకార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రవి, మెండె వెంకట్, కుర్ర ప్రసాద్, గంగుల బిక్షంయాదవ్, దారం నాగరాజు,దొంగరి సైదయ్య, జంగా లక్ష్మణ్‌యాదవ్, బొడ్డు బంగారు, బొడ్డు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## భట్టి' పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



మధిర,ఆగస్టు4ప్రభాతవార్త

సోమవారం మధిర మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క పర్యటన ఏర్పాట్లను అధికారులు,కాంగ్రెస్‌నాయకులు ఆదివారం పరిశీలించారు. యండపల్లి రెవెన్యూలో శంకుస్థాపన చేయనున్న ఎంస్ఎంఇ ఇండస్ట్రియల్‌పార్క్ వద్ద టిజిఐఐసి డిఇ శరత్‌చంద్ర, తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు,పిఎలు శ్రీనివాస్,రాజేష్, మధిర సిఐ డి.మధు,రూరల్‌ఎస్ఐ లక్ష్మీభార్గవి, కాంగ్రెస్‌నాయకులు సూరంశెట్టికిశోర్,దారాబాలరాజు, బుచ్చిరామయ్య, పాటిబండ్ల సత్యంబాబు,కర్నాటి రామారావు,వంశీ,దుంపా వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు ఇండస్ట్రియల్ పార్కుకు 'భట్టి'భూమిపూజ

మధిర,ఆగస్టు4ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ అభివృద్దిలో బాగంగా మండల పరిధిలోని యండపల్లి రెవెన్యూ లో కొత్తగా ఏర్పాటుచేయనున్న ఇండస్ట్రియల్ పార్కుకు సోమవారం మధిర ఎమ్మెల్యే,డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క భూమిపూజ చేయనున్నారు. ఈమేరకు ఆయన క్యాంపుకార్యాలయం నుండి విడుదలైన పర్యటన వివరాల మేరకు 5న సోమవారం ఉ.11.30ని.లకు యండపల్లికి చేరుకోనున్న ఆయన అక్కడ సర్వేనెం.62,73లలో 88ఎకరాలలో ఏర్పాటుచేయనున్న ఎంఎస్ఎంఇ ఇండస్ట్రియల్‌పార్కుకు భూమిపూజ చేస్తారు. అక్కడే అధికారులు, ఇతర ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం అల్లీనగరం-బయ్యారం గ్రామాల మద్య, ఆతరువాత మునగాల-నక్కలగరుబు గ్రామాల మద్య,రాయపట్నం-మడుపల్లి ,దేశినేనిపాలెం-మడుపల్లి, మడుపల్లి-శివాపురం గ్రామాల మద్య పిఆర్ విబాగం ద్వారా నిర్మించనున్న రహదారుల నిర్మాణాలకు భూమిపూజలు చేయనున్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



మధిర,ఆగస్టు4ప్రభాతవార్త

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు పట్ల ఎమ్మార్పిస్ అధినాయకుడు మందాకృష్ణమాదిగ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు డా.కోటరాంబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. రాంబాబు మాట్లాడుతూ మందాకృష్ణ మాదిగ 30ఏళ్ళ సుధీర్ఘ పోరాటఫలితమే మాదిగలకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మొండితోకజయాకర్, ఎమ్మార్పిఎస్ రాష్ట్రనాయకుడు కూరపాటిప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు సునీల్,బొబ్బిళ్ళపాటిబాబూరావు ఉన్నారు.



# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

**పల్లెల్లో రాజకీయ వాతావరణం**

**రిజర్వేషన్ల మార్పుపై సందిగ్ధం**

**ఆరు నెలలుగా ప్రత్యేక పాలన**

**మూడు విడతల్లో పోరుకు సమాయత్తం**

**సెప్టెంబర్ 21,25,30తేదిల్లో పోలింగ్**

**అక్టోబర్ 1,2తేదిల్లో ప్రమాణ స్వీకారం**




రఘునాథపాలెం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ మేరకు విధి విధానాలు మార్గదర్శకాలు రూపొందిస్తుంది. గత ఆరు నెలలుగా సర్పంచ్ లేకపోవడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌లు లేకపోవడంతో పంచాయితీ కార్యాలయాలు బోసి పోతున్నాయి. మరో వైపు పంచాయితీ కార్యదర్శులు సతమవుతున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోతే అప్పుల్లో పంచాయితీలు కార్యదర్శి అన్న సామెతగా ఉంది, నిధులు లేనందువలన పంచాయితీల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంది. దీంతో పలుమార్లు కసరత్తు చేసిన అనంతరం ఎట్టకేలకు స్థానిక పోరుకు ప్రభుత్వం సమాయత్వం అవుతుంది. ఎలాగైన అన్ని అనుకున్నట్లు జరిగితే సెప్టెంబర్ నెలలో ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి పంచాయితిల్లో కొలువు తీరనుంది. సెప్టెంబర్ 21,25,30 తేదిల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏడాది ఫిబ్రవరి రెండో తేది నుంచి సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయింది. ఆనాటి నుండి ప్రతి గ్రామ పంచాయితీకి ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. వీరు మాత్రం ఏమి చేయలేక కనీసం పంచాయితీల వైపు కూడా కన్నెత్తి చూడడం లేదు. సర్పంచుల్లో నిధులు ఉన్నా లేకపోయినా గ్రామాల్లో వీధిలైట్లు పచ్చదనం పరిశుభ్రత పరిస్థితి మీద దృష్టిసారించేవారు. ఈ పరిస్థితులకు గట్టెకాలంటే ఎట్టకేలకు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల అయ్యే అవకాశం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే గ్రామాల్లో రాజకీయ పార్టీల్లో వాతావరణం వేడెక్కింది. ఒక వేళ నిర్దేశించిన ముహుర్తానికి ఎన్నికలు జరిగితే పంచాయితీలో సర్పంచ్‌లు అక్టోబర్1,2 తేదిల్లో పదవీ ప్రమాణ స్వీకారం మహోత్సవం చేసే అవకాశం ఉంది.

# సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు సహాయాన్నిధి సేకరణ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ప్రకృతి అందాలకు నిలయమైన కేరళ రాష్ట్రం ఇటీవల వరదలతో అతలాకుతలమై ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా ఎంతోమంది గూడు, నీడ లేక నిర్వాసితులైన నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రజలను ఆదుకోని అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం సీపీఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేరళ సహాయ నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేరళ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. పట్టణంలోని ప్రజలు కేరళ రాష్ట్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ నాయకులు నాగరాజు లక్ష్మణ్ భూపేందర్, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అడవులను రక్షించుకోవాలి

**- పచ్చనిచెట్లతోనే ఆరోగ్యం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ఆవరణంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అడవులతోనే మానవమనుగడ ముడిపడి ఉందన్నారు. పచ్చనిచెట్లతోనే ఆరోగ్యమని, ప్రతిఒక్కరు ఇంట్లో మొక్కులు నాటి పెంచాలన్నారు. అడవులు ఉంటేనే వర్షాలు ఎక్కువగా పడతాయని, వాతావరణంలో అనుకూలమైన మార్పులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పిర్నాకి నవీన్, కూరపాటి సౌజన్య, జి.కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోడ కూలి వ్యక్తి మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో గల సాయిరాం హోటల్‌లో పనిచేస్తున్న కార్మికుడు పక్కన గల పురాతన ఇళ్ళుకు సంబంధించిన గోడ కూలీ మరణించిన సంఘటన ఆదివారం ఉదయం తెల్లవారు జామున వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ... హోటల్‌లో గత పదేండ్లుగా పనిచేస్తున్న వెంకన్న (47) అనే కార్మికుడు రోజువారీ మాదిరిగానే ఉదయం హోటల్‌కు వచ్చి నీళ్ళ కోసం వెనకకు వెళ్ళగా ఇటీవల కురిసిన వర్షాలకు పక్కన ఉన్న పురాతనమైన ఇళ్ళుకు సంబంధించిన గోడ హోటల్‌వెనుక గల రేకులపై పడడంతో రేకుల కింద ఉన్న వెంకన్న గాలి ఆడక మృతిచెందాడని వివరించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను సమీక్షించి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని అన్నారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి రోజు ఉదయమే తాతగుడి సెంటర్‌లో తిరుగుతూ హోటల్‌లో పనిచేస్తూ చిరునవ్వుతో అందరిని పలకరించే వెంకన్న హఠాత్తుగా మరణించడంతో తాతగుడి సెంటర్‌లో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజలకు మేలు జరగాలనేదే ప్రభుత్వ ధ్యేయం

**- అందరితో శభాష్ అనిపించుకునేలా పనిచేస్తా**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



అన్నివర్గాల ప్రజలకు మేలు జరగాలనేదే ప్రభుత్వధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ఆవరణలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్రప్రభుత్వం పరుగులుపెట్టిస్తుందన్నారు. ఇచ్చినమాట నిలబెట్టుకునేలా ఆరుగ్యారెంటీ పథకాలను అమలుచేస్తుందని, మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితబస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరువచ్చాయని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 5ఏళ్లలో 17500 ఇండ్లను తీసుకువచ్చి అట్టడుగువర్గాల పేదలకు ఇండ్లు కట్టిస్తానని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతిఒక్కరికి కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియను ప్రారంభించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసిందన్నారు. అందరిచే శభాష్ అనిపించుకునేలా పనిచేస్తానని అన్నారు. అన్నివర్గాల ఆశీర్వాదాలు, ఆశీస్సులు రాష్ట్రప్రభుత్వానికి ఉండాలన్నారు. మీగ్రామానికి ఎలాంటి అభివృద్ధిపని కావాలన్నా నేరుగా తననే కలిసి ధరఖాస్తు ఇవ్వాలన్నారు. ఎవ్వరి మాటలు నమ్మవద్దని, మొన్నటివరకు ఉన్న ప్రభుత్వం ప్రజలను అన్నిరకాలుగా దగాచేసిందన్నారు. పులుసుబొంత ప్రాజెక్టు ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని, నిధులు ఖచ్చితంగా తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా కృషిచేస్తానన్నారు. మణుగూరు మండలంలో రేగులగండి చెరువును అభివృద్ధిచేస్తానని ఇందుకు అవసరమైన ప్రతిపాధనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. సుమారు 120మంది లబ్ధిదారులకు రూ.1కోటి 20లక్షల విలువగల కళ్యాణలక్ష్మిషాదీముబాకర్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

## యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగిద్దాం

### అక్షరాలతోవ కవి సమ్మేళనంలో కవుల ఉద్ఘాటన




**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సమాజంలో వేళ్లూనుకపోయిన డ్రగ్స్ మహమ్మారిని తరిమేసి యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగించేందుకు ప్రతి ఒక్కరు నడుంబిగించాల్సిన అవసరం ఉందని పలువురు కవులు తమ కవితల ద్వారా ఉద్ఘాటించారు. అక్షరాలతోవ సాహితీ సంస్థ ఆద్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం డ్రగ్స్ మత్తులో భారతం అనే అంశంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. అక్షరాల తోవ నిర్వహకులు నామాపురుషోత్తం అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రమేష్ మాట్లాడుతూ నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. సమాజలంలో చైతన్యం తెచ్చేందుకు అక్షరాల తోవ సంస్థ ప్రయత్నించడం అభినందనీయమన్నారు. కవిగాయకులు, హెచ్‌ఎం కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ డ్రగ్స్ భూతం నేడు విద్యార్థుల జీవితాలను చీకటి మయం చేస్తోందన్నారు. ఈ భూతానికి వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలనుకోవడం శుభపరిణామాని అక్షరాలతోవ సాహితిసంస్థను అభినందించారు. కవి, ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామారావు మాట్లాడుతూ చిత్తశుద్ధితో పనిచేస్తే దేనినైనా సాధించగలుగుతామని అన్నారు. ఆ చిత్తశుద్ధి అక్షరాలతోవ నిర్వహకులకు ఉందన్నారు. రిటైర్డ్ మున్సిపల్ ఆర్ఐ బి.సత్యనారాయణ, రిటైర్డ్ పోలీస్ సీత్లానాయక్ తదితరులు మాట్లాడారు. చిన్నారి దోసురాజు సాయిరిత్విక్ మాట్లాడిన మాటలు అందరినీ ఆలోచింపచేశాయి. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. అంతా ముక్తకంఠంతో డ్రగ్స్ మహమ్మారిని తరిమేయాలని, అంతా ఒక్కటై నడుం బిగించాలని, కలాన్ని దివ్వెలుగా మార్చి చీకటిని తరిమేయాలని, కత్తిలా మలచి గంజాయి గొంతును తెంపేయాలని కవులు తమ కవితల ద్వారా వినిపించారు. సుమారు 30 మంది కవితలు చదివారు. అందరి కవితలు మత్తుచిత్తును వదిలించే బాణంలా దూసుకుపోయాయి. రిక్కాబజార్ హైస్కూల్ విద్యార్థిని సంజన చదివిన కవిత అందరినీ ఆలోచింపచేసింది. రిటైర్డ్ హెచ్‌ఎం పెద్దపాక నాగభూషణం రాసిపాడిన పాట విద్యార్థులందరినీ ఆలోచింపచేస్తుందనడంలో ఎలాంటి సందేహము లేదు. సాగి వెంకన్న, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన సందర్భోచిత పాటలు సభికులను అలరించాయి. కవి సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు కవులు కూడా హాజరై కవితలు చదివారు. కవులుందరికి ముఖ్య అతిథి సుంకరి రమేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ఉపాధ్యాయులు సయ్యద్ షఫీ, వై.దేవయ్య, గాజుల భారతి, మద్దినేని జ్యోతి, పంజాల ఐలయ్య, కవి రచయిత ఇబ్రహీం నిర్గుణ్, మిర్యాలుగూడ నుండి వచ్చిన రాజుపే రావుబ్రహ్మాం, కొత్తపల్లి కృష్ణారావు, రెంటాల చిన్నహుస్సెన్, శోభనాద్రి, రేళ్ల శ్రీనివాస్, మందుల వీరభద్రం, సబ్బు నాగయ్య, రవి కొమ్ము, ఏ.నాగేశ్వరరావు, దారా శ్రీకాంత్, కన్నెగంటి వీరబ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఆషాడ బహుళ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** శ్రీ స్థంబాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెంలోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికి ఆషాడమాస బహుళ అమావాస్య తిథి, స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్‌మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి స్నేహితుల ద్వారా సేకరించిన రూ.51,000/-లు విలువ గల గోదాణాను శ్రీ స్థంబాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పులిపాటి సంపత్, మోతుకూరి భద్రయ్య, సోమారపు సుధీర్, జంగిలి రమణ, వంగవీటి నవీన్, సుంకర యెల్లారావు, జి.సూరిబాబు, తదితర సేవా సభ్యులతో పాటు వ్యాపార ప్రముఖులు శ్రీదేవిశెట్టి శ్రీరాములు, దేవరగట్ల శ్రీనివాసరావు, తూములూరి నగేష్, కటకం భాస్కర్‌రావు, గోళ్ల నరసింహారావు, ఏవిఎన్ మల్లిఖార్జునరావు, పెనుగొండ రామ్మోహనరావు తదితరులతో పాటు గోశాల బాధ్యులు ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపురోహిత్‌లు దాతలందరు ధన్యవాదాలు, స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గో ప్రేమికులకు భక్తులకు దాతలందరు అన్నప్రసాద వితరణ చేశారు.



## నేడు జరిగే గిరిదర్భార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం, ప్రభాతవార్త :** సోమవారం ఐటిడిఏ కార్యాలయం భద్రాచలంలో జరిగే గిరిజన దర్భార్ కార్యక్రమానికి అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. గిరిజన ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేయాలని ఆయన అన్నారు. ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్భార్ ప్రారంభమవుతుందని పీవో పేర్కొన్నారు.

## అలరించిన సినీ గీతాంజలి



**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో ఆదివారం రాత్రి స్థానిక భక్తరామదాసు కళావేదికలో స్వరమాలిక కల్చరల్ ఆసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్నేహం కోసం సుస్వర సినీగీతాంజలి ఆదివారం ప్రేక్షకులను అలరించింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం విలువను ఇనుమడింపజేయుటకు స్నేహితులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్యలు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అలనాటి స్నేహితులకు సంబంధించిన పాటలను గాయని, గాయకుడు ఆలపించాడు. స్నేహం విలువను పెంపొందించేలా అందరికి అర్ధమయ్యేలా స్నేహం ఒక గొప్పతనాన్ని పాటల రూపంలో తెలియజేశారు. ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్వరమాలిక కల్చరల్ ఆసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి మల్లిఖార్జున్, ప్రముఖ నేపధ్యగాయని శివలీల విజయవాడ, సినీ నేపధ్య గాయని నాగస్వర్ణశ్రీ, ప్రముఖ గాయని శ్రీదేవి జనగాం, కృష్ణ శబరి ఖమ్మం, ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం, యస్‌వి.రమణ, దాసరి మెగా ఆవార్డు గ్రహిత 2023 మల్లిఖార్జున్, తన్నీరు మోహన్ కృష్ణ, యండి.జాఫర్, వ్యాఖ్యాత రవీందర్, నటరాజ్ ప్రముఖ నాట్యాచార్యులు పాల్గొన్నారు.

## 16వ డివిజన్‌లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**





నగరంలో 16వ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ రోడ్ నెం.13,14లో స్థానిక సమస్యలపై చందా కొండలరావు ఇంట్లో కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు గారి సమక్షంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిసిరోడ్స్, సైడ్‌డ్రైన్స్, శానిటేషన్ సమస్యలు, విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరగా 6 సిసిరోడ్స్ శాంక్షన్ అయ్యాయని 2నెలల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సైడ్ డ్రైన్స్ కొంత సమయం కావాలని, మిగిలిన సమస్యలను నేను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కాలనీలోని రాకింగ్ ఉమెన్స్ టీమ్, కాలనీ పెద్దలు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షులు సత్యాల వెంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ మేనేజర్ విజయానంద్, స్థానికులు యలమందయ్య, నాయుడు, కాలనీలోని 74కుటుంబాలకు 62కుటుంబాలు నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫాని ఓదార్చిన మంత్రి తుమ్మల



**కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా తండ్రి ఘని అనారోగ్యంతో ఆదివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్తఫా, ఆయన సతీమణి కార్పొరేటర్ రఫీదాబేగంకు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మానుకొండ రాధాకిషోర్, తుపాకుల ఎలగొండ స్వామి, మలిదు జగన్, వల్లబోయిన వెంకటేశ్వర్లు, యువజన నాయకులు బోడేపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.




## ఫిట్టర్ల బదిలీలు నిలుపుదలచేయాలి

**- పినపాక ఎమ్మెల్యేకు టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న 15మంది ఫిట్టర్లను అడ్మినిస్ట్రేటీవ్‌గ్రౌండ్ కింద సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేయడం జరిగిందని, ఫిట్టర్ల బదిలీలను నిలుపుదలచేయాలని కోరుతూ ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. బండారి పవన్, మునిగెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఎపీడీవో శ్రీనివాసరావు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



రాష్ట్ర ఎంపీడీవోల సంఘం అధ్యక్షులుగా ఎంపికైన మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ఎంపీడీవోల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అహ్మదుల్లా, ఎంపీటీసీ గుడిపుడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:

ఆదివాసీసంఘం ఆద్వర్యంలో కరకగూడెం మండల అద్యక్షుడు గొగ్గల రవి అద్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో ఆదివాసీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గొగ్గల ఆర్కెదోర మాట్లాడుతూ..ఈ నెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ సంఘాలు, మేధావులు, ఉద్యోగులు,ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మూగజీవాలతో వ్యాపారం

**మండలంలో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వారాంతపు సంతలను ఆదాయ వనరులుగా మార్చుకొని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు**



కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతోంది.వారాంతపు సంతలను ఆదాయ వనరులుగా మార్చుకొని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.మూగజీవాలను దళారుల సాయంతో తరలిస్తూ రూ.లక్షలు వెనకేసుకంటున్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ రవాణా చేస్తూ రాత్రికి రాత్రే సరిహద్దులు దాటించేస్తున్నారు.దారి పొడవున కనిపించిన అధికారులు చేతులు తడుపుతూ తమదారికి అడ్డురాకుండా వ్యాపారులు మార్గం సుగమం చేసుకుంటున్నారు. దళారులు మండలంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ రైతుల వద్ద తక్కువ ధరకు చిన్నదూడలు, ఆవులు, ఎద్దులు,గేదెలను కొనుగోలు చేస్తారు.వారాంతపు సంతకు ముందురోజు సంతకు సమీపంలోని రహస్య ప్రాంతాల్లో వీటి ఉంచి వ్యాన్లు,లారీలు,ఇతర వాహానాల్లో ఎక్కించి కభేళాలకు తరలిస్తున్నారు..

**సంతలే ఆదాయ వనరులుగా..:.**

కరకగూడెం,మరియు పరిసర మండలాల్లో గోవుల అక్రమ వ్యాపారానికి సంతలే కీలక భూమిక పోషిస్తున్నాయి.వారానికి సగటున 1000 కి పైగా పశువులు కబేళాలకు తరలి వెళుతున్నాయి.వీటి అక్రమ రవాణాలో నెలకు లక్షల రూపాయల వ్యాపారం సాగుతున్నట్లు అంచన. పోలీసులు ,రెవిన్యూ.ఆర్టివో అధికారులు పర్యవేక్షణ లేదు.దీనికి తోడు ఈ వ్యాపారానికి అడ్డు రాకుండా పెద్ద మొత్తంలోనే ముడుపులు అందుతున్నట్లు విమర్శలున్నాయి. పశు అక్రమ రవాణాను అరికట్టే విషయంలో అధికారులు పర్యవేక్షణ ఉండాల్సి ఉన్నప్పటికీ ఆయా అధికారులు మౌనం దాల్చుతుడటంపై విమర్శలు వస్తున్నాయి.ఏళ్లనుండి సాగుతున్న ఈ దందా మూలంగా పశుసంపద ఘణనీయంగ తగ్గి పోతుంది రావాణా జోరుగా సాగుతన్నా చర్యలు మాత్రం తూతూ మంత్రంగానే ఉన్నాయి. పశు ప్రేమి ఎకులు మండిపడుతన్నారు.పశువులను పట్టుకుంటే సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయాలి,వాటిని గోశాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

## మున్సిపల్ వర్కర్లకు ఏరియర్స్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఇఫ్టూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



మణుగూరు మున్సిపల్ వర్కర్లకు ఏరియర్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ప్రతినిధివర్గం ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, మిట్టపల్లి రాజేందర్, లక్ష్మినారాయణ, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఉదారత

**మృతిచెందిన కార్యకర్తకు అంత్యక్రియలు నిర్వహించిన సీపీయం**

సారపాక, ప్రభాతవార్త:



సీపీఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ సభ్యులు బర్ల తిరపతిరావు అంతక్రియలను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సుందరయ్య నగర్ పార్టీ సభ్యులు గుండం గట్టు అప్పారావు ఇద్దరూ ఒకే రోజు దాన సంస్కారాలు చేయటం జరిగింది. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.బాల నర్సారెడ్డి బర్ల తిరుపతిరావుకు సీపీఎం పార్టీ జెండా భైతికయంపై కప్పి పోలం దండ వేస్తూ జోహార్లు అర్పించి, మీ ఆశయాలని ముందుకు తీసుకెళ్తామని నినాదాలు చేశారు. అదేవిధంగా గుండం గట్టు అప్పారావు భౌతికయంపై సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి పూలదండలు వేసి జోహార్లు అర్పించారు. నినాదాలు చేశారు. అదేవిధంగా అంతిమయాత్రలో సీపీఎం పార్టీ శ్రేణులు ఎర్రజెండా పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే.ఆబీద, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, కనకం వెంకటేశ్వర్లు, పాండవులు రామనాథం, దామోదర్ రెడ్డి, కందుకూరి నాగేశ్వరావు, నిమ్మల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు తహాసిల్దార్ ముజాహిద్ అధ్యక్షతన శనివారం జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 77 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే నాలుగు హామీల అమలుతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రైతుల రుణమాఫీతో చిన్నసన్నకారు రైతు నుంచి ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని, రైతు రుణమాఫీతో వర్షాకాలం పంటకు పెట్టుబడి అందించడంతో రైతులు సంతోషంగా ఉన్నారని, ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిని గుర్తు చేస్తూ ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల అప్పులను మాఫీ చేసే బాధ్యత తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభిస్తామని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల తెలియ



జేశారని, నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. ప్రతి గ్రామంలోను ఏ సమస్య ఉన్నా నేరుగా తనని కలవాలని ఆ సమస్య పరిష్కారానికి కృసి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన పనిలేదని ఉచిత విద్యుత్ ఎవరికైనా అందనట్లయితే స్థానికెంపీడీవో కార్యాలయంలో సంప్రదించి ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, ఉచిత బస్ ప్రయాణంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యమని, ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని వస్తే సమస్య పరిష్కారిస్తానని తెలిపరాఉ. ముంపు ప్రాంతాల ప్రజలకు సరైన పరిష్కారం చూపాలని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించారని, ముంపు ప్రాంత శాశ్వత పరిష్కారం హామీ ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు మన ప్రభుత్వంలో జరగకుండా చూసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి వాటిని సంరక్షించండి

**-పర్యావరణాన్ని భావి తరాలకు అందించాలి**

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**



మహబూబాబాద్,ఆగస్టు4,ప్రభాతవార్త

ప్రజలందరు విదిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని భావితరాలకు అందించాలని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సదస్సులో స్థానిక మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్నతో కలసి వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. చెట్లు లేకపోవడంతో సరైన వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. నేటితరం పర్యవరణాన్ని పరిరక్షించకపోతే భావితరాన్ని నిశనం చేసిన వారం అవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన ప్రేమికులను ఆదుకోవాలని కోరారు. వన ప్రేమికుల వారి పిల్లలకు కార్పొరేట్‌స్థాయిలో ఉచిత విద్యను అందించాలని, ఇల్లులేని వారికి స్థలం ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వనప్రేమికులు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వమే బరించాలన్నారు. ఈ సందర్భంగా వన ప్రేమికుల కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన వనప్రేమికులకు అవార్డులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సదస్సులో మొక్కల వెంకటయ్య, డాక్టర్ నర్మద, వీరస్వామి, అప్పలయ్య, మార్నేని కిరణ్ పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,ఆగస్టు4,ప్రభాతవార్త

నేడు జిల్లాలో క్షేత్రస్థాయిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరకాస్తుదారులు సోమవారం కలెక్టరేట్‌కు ధరఖాస్తులతో రావొద్దని సూచించారు.

## వయనాడ్ బాధితులకు అండగా నిలవాలి

గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:




కేరళరాష్ట్రంలో ప్రకృతి ప్రళయానికి వందలాది కుటుంబాలు మృత్యువాత పడటమే కాక వేలాదికుటుంబాలు నిరాశ్రయులైనరని బాధితకుటుంబాలకు తమవంతు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మండలకేంద్రంలో అట్టహాసంగా నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో ఒకవైపువిషజ్వరాల భారినపడి సరియైన వైద్యం అందక అనేక మంది అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, జిల్లాఅధికారులు ఆసుపత్రిని సందర్శించి వెళ్ళారే తప్పా వైద్యల నియామకంలో నిర్లక్ష్యం వహిస్తు రోగుల అవస్థలకు కారకులవుతున్నారని సూచించారు. మండలంలో ప్రధాన సమస్య పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జినిర్మాణం చేపట్టక వర్షాకాలంలో యేండ్ల తరబడి సమీప పంచాయితీల గ్రామాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకున్న పాపానపోవడంలే దన్నారు. ప్రత్యేక అధికారల పాలనలో గ్రామపంచాయితీలలో పిరశుద్ధ్యం లోపించి ప్రజలు విషజ్వరాల భారినపడి మూలుగుతున్నారని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన గార్ల పెద్దచెరువు శిఖంభూములను వెలికితీసి ట్రంచ్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో గృహజ్యోతి, గ్యాస్‌సబ్సిడీ ధరఖాస్తులలో అధఇకారుల తప్పిదంవలన నష్టపోయిన లబ్దిదారులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధజహామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భూక్య హరినాయక్, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, అంబటివీరస్వామి, తాళ్ళపల్లిరమా, బాగం లోకేశ్వరావు, చింతమౌనిక, కైబాబు, కుంటరామకృష్ణ, తదితరులున్నారు.

## యూత్‌కాంగ్రెస్ అద్యక్షుల బరిలో నవీన్‌యాదవ్

గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:



గార్ల మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుల బరిలో గుడిచుట్టు నవీన్ యాదవ్ ఉన్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5వ తేది నుండి సెప్టెంబర్ 5వ తేది వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతాయని, అందుకు మండల యూత్ అద్యక్షుల బరిలో ఉన్నట్లు అత్యదిక ఓట్లు వేసి గెలుపు సహకరించాలని ఆయన కోరారు.

## మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



మురుగా కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయి వ్యాదుల భారిన పడుతున్నామని మండల కేంద్రం చెన్నారావుపేట వాసులు వాపోతున్నారు. స్థానిక ప్రధాన కూడలి ఉప్పరపల్లి మార్గంలో రోడ్డుకు ఇరువైపుల మురుగు కాల్వలు ఉన్నాయి తప్పా వాటిని ఏ రోజు కూడా శుభ్రం చేసిన దాఖలాలు లేవన్నారు. దీంతో కాల్వల్లో చెత్తాచెదారం పిచ్చిమొక్కలు మట్టి పేరుకుపోయిందన్నారు. ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలకు నీరు నిలిచి దుర్వాసన వస్తుందన్నారు. నీళ్ల బయటికి వెళ్లక చెత్తాచెదారం నిండిపోయిందన్నారు. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెందిన వ్యాదుల భారిన పడుతున్నామన్నారు. మురుగు కాల్వలు అద్వానంగా ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో పారిశుధ్య లోపంతో మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కానీ, అధికారులు కాని స్పందించి మురుగు కాల్వను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థికచేయూత

గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:

మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ పూసలతండా గ్రామానికి చెందిన భూక్య శివలాల్ హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. గతనెలలో అనారోగ్యంతో శివలాల్ మరణించగా హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ బి.ప్రసాద్ ఆదివారం పూసలతండా గ్రామానికి వచ్చి మృతుడు విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి తల్లిదండ్రులకు 20వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈసందర్భంగా అద్యాపకులు మాట్లాడుతు విద్యార్థి కుటుంబం పేదరికంలో ఉండి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా కొడుకు శివలాల్‌ను కష్టపడి చదివిస్తు కూడ ఎదిగిన కొడుకును పోగొట్టుకున్నారి ఆవేధన వ్యక్తం చేశారు. తమప్రగాఢ సానుభూతి సంతపాపన్ని తెలిపి అధైర్యపడోద్దని మనోధైర్యంగా ఉండాలని ధైర్యం అందించారు. ఎదిగిన కుమారిడి పోగొట్టుకొని దు:ఖసాగరంలో మునిగిన కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు ఆర్థికంగా ఆదుకొని భరోసాగా నిలవాలని కోరారు. తమ కళాశాలలో చదువుకుంటు అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## స్నేహంతో చేయూత ట్రస్ట్ అడుగులు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

చేయూత ట్రస్ట్ అడుగుల స్నేహంతోనే ముడిపడి ఉన్నాయని ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా ఘనంగా స్నేహితుల దినోత్సవంను పలువురు జరుపుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో చేయూత ట్రస్ట్, ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ఎప్పటికి విడదీయని బంధం స్నేహబంధం అని, కులమత బేధం లేకుండా అన్ని వర్గాలతో సమానంగా స్నేహం చేస్తూ ఆత్మబంధువులాగా ఎప్పటికి కలిసి ఉండే వారు స్నేహితులని అన్నారు. నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపేందుకు స్నేహితులగా కొందరు పలు సేవా సంస్థలు నిర్వహించి ఆర్థికంగా ఆదుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, అలాంటి సేవా సంస్థలు మొరంపల్లి బంజర గ్రామంలోని మూడు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## స్నేహానికి కన్నా లోకాన లేదురా ...!

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



స్నేహితుల దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలలో చిన్ననాటి స్నేహితులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్నేహానికి కన్నా మిన్న లోకాన లేదురా అంటూ స్నేహానికి కుల, మత వర్గ విభేధాలు లేవని, తన తనిక బేధం లేకుండా స్నేహితులందరూ కలుసుకుని ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా నలుగురు స్నేహితుల దినోత్సవం రోజున శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణం వద్ద కలుసుకుని ప్రెండ్‌షిప్‌డేను శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఫ్రెండ్‌షిప్‌బ్యాండ్‌లను ఒకరికొకరు కట్టుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, అంజిరెడ్డి, హిమగిరి అనే నలుగురు స్నేహితులు గత 30 సంవత్సరాలుగా కలుసుకుంటూ తమ స్నేహానికి హద్దులు లేవని లోకానికి చాటిచెప్పారు. ఆ నలుగురు స్నేహితులు వివిధ రంగాలలో వ్యాపారాలు చేసుకుంటూ స్నేహితుల దినోత్సవం రోజున తన స్వగ్రామం లక్ష్మీనగరంలో కలుసుకుంటుంటారు. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంతోషంగా గడిపారు.

## ఆదివాసీ దినోత్సవం సభను విజయవంతం చేయండి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆగష్టు 9వ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో జరిగే భారీ ర్యాలీ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం కమిటీ నాయకులు మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీ ప్రజలను చైతన్యవంతం చేశారు. మండల కేంద్రంలో జరిగే ర్యాలీలలో ప్రతి ఇంటి నుంచి పెద్దలు, మహిళలు,యువకులు అత్యధికంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ నాయకులు కొమరం దామోదర్‌రావు, కుంజా శ్రీనివాసరావు, కణితి రాముడు, మల్లుదొర, సోడి చంటి, తెల్లం హరికృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడి,మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



**పెన్‌పహాడ్,4ఆగష్టు,ప్రభాతవార్త:**
ఎస్సీ ఉపకులలాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీ ,ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రధాని నరేంద్రమోడీ ,ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకురాలు బైరెడ్డి లక్ష్మమ్మ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన మాదిగ ఉపకులలాల వర్గీకరణ పోరాటం న్యాయమైనదిగా పేర్కొంటూ సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు వర్గీకరణ అన్ని రాష్ట్రాలలో అమలు పరిచేవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని,ఈ తీర్పుతో మాదిగ జాతి హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఎన్నికల్లో వర్గీకరణ విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఈ విజయంలో సహకరించిన ప్రధానికి బిజెపి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిదంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోరాడిన మందకృష్ణమాదిగకు యావత్ జాతి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు నెమ్మాది నరేష్,మామిడి ప్రవీణ్,తక్కెళ్లపల్లి ప్రభాకర్,ఎమ్మార్పిఎస్ మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు,మామిడి సైదులు,కొండేటి గోపి , బింపంగి నాగరాజు,బీపంగి సైదులు,మామిడి చిన్న ,ప్రశాంత్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపో ఏర్పాటు కోసం అఖిలపక్ష పార్టీల సమావేశం



**తిరుమలగిరి ప్రభాతవార్త:**
తిరుమలగిరిలో తప్పకుండా బస్సు డిపో ఏర్పటు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. బస్సు డిపో సాధన సమితి కన్వీనర్‌గా కడెం లింగయ్యను సభ్యులు ప్రతి పార్టీ నుండి ఇద్దరి నుండి ఐదుగురు వరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుమలగిరిలో బస్ డిపోను ఏర్పాటు చేయాలని, డిపో నిర్మాణం తిరుమలగిరి ప్రజల చిరకాల వాంఛ అని, గతంలో ఏనాడో రావలసిన బస్ డిపో ఇప్పటివరకు రాలేదని, ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బస్ డిపోల ఏర్పాటు సందర్భంగా తిరుమలగిరిలో డిపో ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్‌గా కడెం లింగయ్య, సభ్యులుగా మూల రవీందర్ రెడ్డి, వై.దీన్‌దయాల్, ఎంఆర్పిఎస్ కందుకూరి సోమయ్య, ఎవరెస్ట్ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ముత్తినేని హనుమంతు, అనంతుల శ్రీనివాస్, ఎస్‌కె.పాషా, గాదరబోయిన లింగయ్య, గంట బిక్షం రెడ్డి, దయా యాదవ్, తన్నీరు రాంబాబు, పయ్యముల వెంకన్న, కొండ సోమయ్య, హనుమంతు వేల్పుల లింగయ్య, చిలకల రమేష్, కందుకూరి ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.

# రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా పల్లెటి లక్ష్మణ్ మాదిగ




**ప్రభాతవార్త, సూర్యాపేట:**
ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా, నల్గొండ పార్లమెంటు ఇన్చార్జిగా జిల్లా కేంద్రానికి చెందిన పల్లేటి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ సుప్రభాత్ హోటల్లో రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియమక పత్రాన్ని పల్లెటి లక్ష్మణ్ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉద్యమంలో కీలకపాత్ర వహించడం జరిదిందని, ఎమ్మార్పీఎస్ టీఎస్ నుంచి ఏ పిలుపునిచ్చిన ఉద్యమంలో భాగస్వామ్యం కావడం జరిగిందని, ఉద్యమంలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఎమ్మార్పీఎస్ టిస్ నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటాను అన్నారు. మాదిగల సమస్యలపై పోరాటం చేయడంలో ముందుటారని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై వచ్చి ఆదివారం కలిశారు. మద్దిరాల మండలం గుమ్మడివెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. నాటి విద్యార్థులందరూ ఒక చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ స్నేహానుబంధం, నాటి గురువులతో తమకున్న అనుబంధాన్ని, విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులను చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వినోద కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ వేడుకల్లో నాటి ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు, కె.సత్తయ్యా, ఆర్.శ్రీధర్ రెడ్డి, ఎం.ప్రకాష్, రామచంద్రయ్యా, వెంకన్న, అంజయ్యా, కిరణ్, పూర్వ విద్యార్థుఉల కోట్ల దామోదర్, బొలిశెట్టి శ్రీకాంత్, రుద్ర శ్రీనివాస్, గుణగంటి శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# మత్తురహిత సమాజమే లక్ష్యం - ఎస్సై



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 04 , ప్రభాతవార్త**
మత్తు రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్థానిక ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. ఆదివారంమండల కేంద్రంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి,మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలపై సమాచారం ఇవ్వాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనకుఅందరూ సహకరించి 8712682133, 8712682135 నెంబర్లకు సమాచారమిచ్చి మెరుగైన సమాజంకోసం కృషి చేయాలన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
కేరళలోని వాయినాడ్ వరద బాధితుల సహాయార్థాం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విరాళాలు సేకరించారు. మండల పరిధిలోని మొద్దులగూడెంలో పర్యటించిన సిపిఎం నాయకులు బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మినారాయణ, చెన్నుబోయిన బ్రహ్మయ్యా, కూచిపూడి రవి, ఎస్‌కె నభీ, గుండు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
నేడు అనగా సోమవారం అశ్వారావుపేటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎడిఇ బి వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట 33/11కెవి సబ్ స్టేషన్‌లో గల పేరాయిగూడెం, అశ్వారావుపేట 11కెవి ఫీడర్ నందు చుట్లు నరికే కార్యక్రమం ఉన్న నేపథ్యంలో ఉదయం 9గంటల నుండి మద్యాహ్నాం 12గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పట్టింపు లేనితనంతోనే విద్యార్థులు పక్కదోవ

**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**
విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్, మంచి చెడులు గురించి పట్టింపు లేనితనంతో విద్యార్థులు పక్కదోవ పడుతున్నారని టిటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌కస్తూరి ప్రభాకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్‌లు అన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

**కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

పేదలు కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యమని అదేపురం సత్యనారాయణ ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కె నరేంద్ర ఆదివారం పిలుపునిచ్చారు. స్దానిక లింగంబంజరలో సీపీఎం సీనియఱన నాయకులు పురం సత్యనారాయణ 18వ వర్ధంతి పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లభనేని మురళి అద్యక్షతన నిర్వహించారు. ఈ సభలో కే నరేంద్ర మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులం, మతం, ప్రాంతం పేరుదలో ప్రజలను చీల్చి ప్రజా సంపదను కార్పొరేటర్లకు అప్పన్నంగా అప్పచెబుతున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు. భారతదేశం, తెలంగాణ నిరుద్యోగులతో కునారిల్లుతున్నదని, డిగ్రీలు, పీజీలు ఉన్నత చదువులు చదివినవారు



ఉద్యోగాలు రాక ఉద్యోగాలపై పోరాడుతుంటే, చట్టసభలలో ప్రశ్నిస్తుంటే బజ్జీలు అమ్ముకోవడం కూడా ప్రభుత్వం కల్పించిన ఉపాది అన్నట్లుగా అధికార పక్ష నాయకులు సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం సమృద్ధి అని చెబుతూనే వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గించిందని, గిట్టుబాటు ధర చట్టం చేయలేదని స్వామినాథన్ కమిషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయలేదని, కార్పొరేటర్లకు రుణాలు మాఫీ చేసే మోదీ ప్రభుత్వం రైతుల బ్యాంకు రుణాలు మాత్రం మాఫీ చేయట్లేదని, ఎరువులు పురుగు మందులు, విత్తనాల రేట్లు తగ్గించడం లేదని పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై నల్ల చట్టాలను ప్రయోగిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై బారాలు పడుతున్న జీఎస్టీ వసూళ్ళు తగ్గించడం లేదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజుల ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలపై పోరాడి ప్రజలను చైతన్యం చేయడమే పురం సత్యనారాయణకి నివాళులర్పించినట్లు అవుతుందని ఆ బాటలో ప్రయాణించటానికి ప్రజలు, కమ్యూనిస్టులు, కార్యకర్తలు పునరంకితం కావాలని తెలిపారు. ఈ వర్ధంతి సభలో ఎస్‌కే సైదులు, వడ్డే రవి, సురభి, కొండలు, దండేపల్లి చంద్రరావు, మధు, పురం సత్యనారాయణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## జీవితంలో శాశ్వతంగా గుర్తుండేది స్నేహమే...

### కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి

**కారేపలి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



జీవితంలో శాశ్వతంగా గుర్తుండేదిస్నేహం మాత్రమేనని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆదివారం పేర్కొన్నారు. ఫ్రెండ్‌షిఫ్ డే దినోత్సవ సందర్భంగా తన చిరకాల మిత్రులు మల్లెల నాగేశ్వరరావు బెల్ కంపెనీలో పనిచేస్తున్న రవిలతో కలిసి స్నేహితుల దినోత్సవాల వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ.... నిజమైన స్నేహితలకు వయస్సు, రంగు, కులంపై ఎటువంటి పరిమితులేవి చూడరు. ఒక్కసారి స్నేహబంధం ఏర్పడితే జీవితాంతం కష్టసుఖాల్లో తోడుగా నిలబడతారన్నారు. మంచి స్నేహితులు ఉంటే జీవితంలో ఏలాంటి పరిస్దితిని అయినా ఎదుర్కొగలమని తెలిపారు. స్నేహితుల ప్రాముఖ్యతను, మన జీవితంలో వారు పోషిస్తున్న విలువైన పాత్రను గుర్తుంచుకోవాలన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు.ఎస్సీ వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్ధానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి సతీష్ మాదిగ ఆధ్వర్యంలోపాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ మాదిగ మాట్లాడుతూ.... అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలతో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి ద్వారా ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్దానం తుది తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 నుండి నేటి వరకు ఈ ఉద్యమానికి అనేక వడిదొడుకులు అవమానాలు, నిందలు, ఆరోపణలు ఎదుర్కొని దేశ చరిత్రలోనే సుదీర్ఘంగా సామాజిక ఉద్యమంగా పోరాటం చేసి పట్టుదలతో లక్ష్యం వైపు ప్రయాణం చేస్తూ సమర్దవంతమైన నాయకత్వం కలిగిన నిరంతర జాతి పోరాటానికి ముందుకు నడిపి శ్రమించారని అన్నారు.అనంతరం జాతి ఔనత్యాన్ని చాటడం కోసం నిరంతరం శ్రమపడి, మాదిగ జాతిని వాటి ఉప కులాలను మెల్కొల్పిన మహనీయుని జ్ఞాపకం చేసుకొని పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మామిడాల మోహన్‌రావు, దాసరి వెంకటనర్సయ్య, దొంగల సుదీర్, దొంగల ప్రవీణ్, దొంగల ప్రసాద్, మామిడాల శేషయ్య, మామిడాల వెంకయ్య, దాసరి గోపాల్‌రావు, మధు,సత్యవర్దన్, నికేష్, రోహిత్, విశాల్, వివేక్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రం మృతికి నాయకుల నివాళి



**వైరా, ఆగస్ట్04,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు స్థానికులు కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు వైరా మాజీ ఎంపిటిసి వైరా మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు పదిమల పుష్పలత భర్త పదిమల వీరభద్రం రాత్రి సమయంలోవారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురై మరణించారు. వారి భౌతికఖాయానికి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డిబొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాధ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఫణితి శ్రీను, వాడపల్లి రామారావు, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, మున్నాయాదవ్ తదితరులు నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## సొసైటీ విశ్రాంత ఉద్యోగి రాములుకి బొర్రా నివాళి



**వైరా, ఆగస్ట్04,ప్రభాతవార్త:**

వైరా సొసైటీ విశ్రాంత ఉద్యోగి కొమ్ము రాములు ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ కొమ్ము రాములు భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైరా సొసైటీ సెక్రటరీ బొల్లం రామక్రిష్ణ, సంఘ సిబ్బంది, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ రూపంలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

**కారేపలి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆదివారం భక్తులకు శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. ఆషాడ మాసలలో వచ్చే అమావాస్య అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైనది కావడంతో ఆలయంలో పూజారి మల్లికార్జునశర్మ ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, సత్సంగం సభ/యులు, అత్యంత భక్తి శ్రద్దలతో పలు రకాల పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు దండలుగా కట్టి పెద్దమ్మతల్లికి అలంకరించారు. అమ్మవారికి పాలు, పండ్లు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

## ప్రచార సమితి అధ్యక్షుడిగా గొడుగు



**కారేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

మండల అయ్యప్ప ప్రచార సమితి అధ్యక్షుడిగా గొడుగు శ్రీనివాసరావును ఆదివారం నియమించారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఖమ్మం జిల్లా అల్లిక రామకృష్ణ ఆధ్వర్యంలో తాంద్ర రాంప్రసాద్‌రావు పర్యవేక్షణలో సింగరేణి మండల కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సింగరేణి గ్రామానికి చెందిన గొడుగు శ్రీనివాస్ గురుస్వామి అధ్యక్షుడిగా బొక్కలతండా గ్రామానికి చెందిన మాలోత్ నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్‌ఫాండేకి, రాంప్రసాద్ గురుస్వామి జిల్లా కమిటీ అధ్యక్షులు అల్లిక రామకృష్ణకి, ప్రధాన క్యాదర్శి కట్టా నర్సింహారావులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అప్పగించిన బాధ్యతలను సమర్దవంతంగా నిర్వహించి జిల్లా కమిటీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పూర్తి మండల కమిటీనికి త్వరలోనే నియమించి పూర్తి సమితిలో ప్రతి కార్యక్రమానికి అందుబాటులో ఉంటామన్నారు.

## బాధిత కుటుంబానికి వీఏవోలు బియ్యం వితరణ



**కారేపల్లి, ఆగస్టై 4, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం చీమలపాడు ఐకెపి వీవోఏ బానోత్ బాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని దశదినకర్మల కోసం ఆదివారం సహచర వీవోఏలు యూనియన్ తరుపున చీమలపాడులో వారి కుటుంబ సభ్యులకు ఒక క్వింటా బియ్యంను చీమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు భూక్యా రాంబాబు, కొలిశెట్టి శ్రీను, రాణి, రాంబాయి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి మరణం కలచివేసింది

## - నాటి పరిస్థితులను కుటుంబ సభ్యులకు గుర్తు చేసిన మంత్రి పొంగులేటి





*తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త*

జక్కంపూడి కృష్ణమూర్తి సుదీర్ఘ రాజకీయాల్లో ముక్కుసూటిగానే వ్యవహరించారని, అప్పట్లో తాను హైదరాబాద్‌లో కృష్ణమూర్తి అన్నపూర్ణ హోటళ్ళో బస చేసేవారని, అందులో తాను కూడా ఉన్నానని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. ఆదివారం బిల్లుపాడులోని కృష్ణమూర్తి నివాసానికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లతో పాటు వెళ్ళి చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తాను కాంట్రాక్టర్‌గా పనులు ప్రారంభించిన సమయంలో జక్కంపూడి కృష్ణమూర్తి కూడా పనులు చేసేవారని, ఆనాడు ఆయన అన్నపూర్ణ హోటల్‌లో ఉండగా తాను కూడా అక్కడే ఉండేవాడినని, ఎప్పుడు మృదు స్వభావిగా ఉండటంతో పాటుఅప్పటి నుండి మొన్నటి వరకు జక్కంపూడి అదే స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు తన సోదరుడు వచ్చి జక్కంపూడి ఆశీస్సులు తీసుకున్నారని ఆయన మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని గుర్తు చేశారు. కుమారులు కిషోర్, రాము, సోదరుడు చంద్రశేఖర్, సామినేని రమేష్, సంక్రాంతి భాస్కర్‌రావులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా విజయ్‌బాబు, దుండేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, దిరిశాల సత్యనారాయణ, ఎర్రి నరసింహారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిశెట్టి నాగన్న, దీవెల బాబు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సరికొండ అప్పలరాజు, గుర్రం శ్రీను, రాయల రాము, సామినేని రామప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుతో నరకయాతన
# అనుభవిస్తున్న ప్రజలు

*పెనుబల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్డు నుంచి అడవిమల్లేలకు వెళ్ళే ఆర్అండ్‌బి రోడ్డులో మోకాళ్ళ లోతు గుంతలతో ఆ దారిన వెళ్ళే ప్రజలు నరకం అనుభవిస్తా ఉన్నారు. గత సంవత్సర కాలంగా తారు రోడ్డును తిరిగి నిర్మించేందుకు పనులు ప్రారంభించిన గుత్తేదారు 4 నెలల్లో పని పూర్తి కాకపోవడం వలన ఈలోగా సాధారణ ఎన్నికలు అనంతరం పార్లమెంట్ ఎన్నికలు ఒకదాని తరువాత ఒకటి రావడంతో నాటి నుండి గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే ఆపేశారు. దీంతో నిత్యం మండల కేంద్రానికి వెళ్ళాల్సిన పది గ్రామాల ప్రజలు గుంతల పడి ఉన్న రోడ్డు వలన నరకం అనుభవిస్తు ఉన్నారు. లంకాసాగర్‌లో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే సిబ్బంది, సాంఘీక సాంక్షేమ గురుకుల, కళాశాలలో పనిచేసే సుమారు వందమంది ఉద్యోగులు, వందలాది మంది పిల్లల తల్లిదండ్రులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే లంకాసాగర్ రోడ్డు పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం పట్ల గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిహెచ్‌సి సిబ్బంది నానా అవస్థలకు గురవుతున్నారు. గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డులో ద్విచక్ర వాహనదారులు ఎంతో మంది ప్రమాదాలకు గురై తీవ్ర గాయాలపాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఆ గుంతలు కాస్తా మరింత పెద్ద గుంతలుగా మారి నీళ్ళు నిలువ ఉండే కుంటలను తలపిస్తున్నాయి. రోడ్డు పనులను మధ్యలోనే ఆపడం వలన ఈ రోడ్డులో రైస్‌మిల్లులు అధికంగా ఉండటం వలన మిల్లులకు వచ్చే అధిక లోడుతో వచ్చే లారీల వలన ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజల బాధలు మాత్రం తీరకపోవడం పట్ల లంకాసాగర్ గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ముత్తగూడెం నుండి లంకాసాగర్ వరకు గత నాలుగు సంవత్సరాల క్రితం డబల్ రోడ్డు నిర్మాణం కొరకు పనులు చేపట్టి దాన్ని కూడా గుత్తేదారు సగం పనులు చేసి చేసిన పనికి బిల్లులు పొంది ఇంకా పూర్తి చేయాల్సిన పనిని గాలికొదిలేశారు. దీంతో లంకాసాగర్ గ్రామ ప్రజలు ఇటు మండల కేంద్రానికి రావాలన్నా, అటు తిరువూరు వెళ్ళాలన్నా రెండు రహదారులు సగం పనులు చేయడం వలన నానా అవస్థలకు గురవుతున్నా ఉన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇకనైనా రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత గుత్తేదారుతో పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 4 ప్రభాతవార్త*

పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్ఐ జి.ముత్తయ్య తెలి పిన వివరాల ప్రకారం రెండు నెలల క్రితం బూరుగడ్డ గ్రామానికి చెందిన చింత నవీన్ బండిపై హుజూర్‌నగర్‌కు వస్తుండగా అదే సమయంలో నేరేడుచర్ల పట్టణంశివాజీనగర్‌కు చెందిన యడవెల్లి వరుణ్ నవీన్ బండిని ఢీ కొట్టగా ఈ విషయంలో అప్పుడు నవీన్ వరుణ్‌ను కొట్టడం జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని ఆదివారం మధ్యాహ్నం 2.30గం.ల సమయంలో వరుణ్ హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చి మిర్యాలగూడ రోడ్డు వైపున గల మధు బైక్ మెకానిక్ ఫోన్‌తో నవీన్‌కు ఫోన్ చేసి రమ్మనగా నవీన్ తన స్నేహితులతో అక్కడకు వెళ్లగా వెంటనే వరుణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో నవీన్‌పై దాడి చేయగా నవీన్ స్నేహితుడు గోపాలదాసు కిరణ్ విడిపించడానికి ప్రయత్నించగా అతనిపై కూడా దాడి చేసి గాయపరిచాడన్నారు. ఈ విషయంలో గోపాలదాసు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

*కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త*

ప్రతి సోమవారం ఉదయం గం. 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. ప్రజలు హాజరై తమ అర్జీలను సమర్పించాలని కోరారు.

## అంబేద్కర్, గాంధి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం

*కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త*

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు డాక్టర్ బీఆర్. అంబేద్కర్, జాతి పిత మహాత్మాగాంధిజి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి బీరవల్లి రఘు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సమక్షంలో ఎంపిటిసి, జట్పిటిసిల పదవీ కాలం ముగియడంతో వారిని శాలువాలతో సన్మానించి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధి విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుందని ఎంపిపి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు (సోమవారం) ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేష్ తెలిపారు. అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తూము రంగమ్మ చిత్రపటానికి మువ్వా నివాళులు



*తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త*

గంగదేవిపాడు సొసైటి చైర్మన్, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు తల్లి తూము రంగమ్మ ఇటీవల మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రంగమ్మ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తూము వీరభద్రరావు, తూము శ్రీను, గణేశుల రవి, ఇమ్మడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ బదిలీ

*సత్తుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న వి. ప్రభాకర్‌రావును వరంగల్ జిల్లా వర్దన్నపేట సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం సబ్ రిజిస్ట్రార్ వి. ప్రభాకర్‌రావు ఇక్కడ రిలీవ్ అయ్యారు. వరంగల్‌లో సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న మోహన్ భాస్కర్‌ను సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన ప్రభాకర్‌రావు 3 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి కింది స్థాయి మరియు పై స్థాయి ఉద్యోగస్తులలో మంచి అధికారిగా ప్రభాకర్ రావు పేరు తెచ్చుకున్నారు. కార్యాలయం పరిధిలోని సత్తుపల్లి,వేంసూరు మండలాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజల యొక్క మన్ననలు పొంది విధి నిర్వహణలో మంచి ఉద్యోగిగా ప్రభాకర్‌రావు పేరుతెచ్చుకున్నారు. ఉద్యోగ రీత్య బదిలీ స్వర సాధారణమైనప్పటికీ ఈ ప్రాంతంలో ఆయన అందించిన సేవలు పట్ల ప్రజలు ఆయన బదిలీ అయినందుకు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# నా చివరి శ్వాస వరకు పాలేరు ప్రజలతోనే ఉంటాను

## -పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ

*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:* నా చివరి శ్వాస వరకు పాలేరు నియోజకవర్గ ప్రజలతోనే ఉంటానని పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సహాయం చెయ్యడం లోనే తనకు ఎంతో తృప్తి ఉందని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ







కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన మండల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సమావేశం జరిగింది. ఈ సభలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ నంబూరి శాంత, వివిద గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు, మాజీ గ్రామ సర్పంచ్‌లు, మాజీ వార్డు మెంబర్‌లు, దేవాలయాల పాలకమండలి కమిటి మాజీ చైర్మన్‌లు, సభ్యులు, మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్‌లకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ శాలువాలు కప్పి, పూలబొకేలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో సేవ చేసినా ఎన్నికలలో తాను ఓటమి చెందినా బాధపడలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ది చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా పని చేయడం తమ అదృష్టమని ఆయన చెప్పారు. నేను ఎవ్వరిని కించపర్చనని, ఎల్లప్పుడు పాలేరు ప్రజల కోసం పని చేస్తానని ఆయన చెప్పారు. అభివృద్ది శిలాఫలకాలను తొలగించినంత మాత్రాన ప్రజలు కందాళ ఉపేందరరెడ్డిని మర్చిపోరని ఆయన చెప్పారు. ప్రజల గుండెల్లో కందాళ ఉపేందరరెడ్డి ఎల్లప్పుడు ఉంటాడని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు నావాళ్ళు, నేను ఎక్కడ ఉన్నా ఎప్పటికి వారిని మర్చిపోనని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ అద్యక్షుడు బెల్లం వేణు, నేలకొండపల్లి మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి హుస్సేన్, కోటి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, రాయపూడి శ్రీనివాసరావు, కమదనపు ప్రవీణ్, చెరువు నర్సింహారావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, శాయిని సత్యనారాయణ, పగిడిమర్రి అజయ్‌కుమార్, కుక్కల సామేలు, నకిరికంటి సూర్యనారాయణ, లింగం యలమంద, దాసరి ఉదయ్‌కుమార్, అనగాని నర్సింహారావు, పెద్దపాక వెంకటేశ్వరరావు, ఆకుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### *41ఏళ్ళ తర్వాత ఒకే వేదిక మీదికి వచ్చిన విద్యార్థులు- నాటి గురువులకు ఘన సన్మానం*
### *ఎంజేపల్లి పాఠశాల అభివృద్ధికి విరాళం- ఎస్ఎస్సీలో టాపర్‌కు ప్రోత్సాహక బహుమతి*

*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఆదివారం పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. 1982-83 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన 31మంది విద్యార్థులు 41ఏళ్ళ తర్వాత ఒకే వేదిక మీదికి వచ్చి ఆనందంగా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ అనురాగాలను పంచుకున్నారు. యోగక్షేమాలను









అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటవిడుపు కొరకు పాఠశాల ఆవరణంలో పుట్‌బాల్, రింగ్ వంటి ఆటలను ఆడారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. 41సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున అపూర్వ సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాటి గురువులు కిషోర్‌బాబు, పెంటయ్య, శేషారెడ్డి, లక్ష్మీ నర్సయ్యలను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి వారి సేవలనుకొనియాడారు. ఈ బ్యాచ్‌లో 10మంది ప్రభుత్వ ఉద్యోగాలలో, మరి కొందరు వ్యాపార రంగంలో, ఇంకొందరు నిర్మాణరంగంలో, వ్యవసాయ రంగంలో స్థిరపడ్డారు. పాఠశాల అభివృద్ధి కొరకు సిరిపురపు మాధవరావు రూ. 30వేలు విరాళం ప్రకటించారు. పొన్నం శ్రీనివాస్, ఎస్ఎస్‌సి క్లాస్ టాఫర్‌కు ప్రతి సంవత్సరం రూ. 1000లు ఇస్తానని ప్రకటించారు. ఘనంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పొన్నం శ్రీనివాస్, సిరిపురపు విలాస్‌రావు, తీర్ధాల శ్రీను, తీర్ధాల మహేష్, ఆదిలక్ష్మీ, విజయలక్ష్మీ, హసన్మియా తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కామేపల్లిలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరికి మరొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహం గొప్పతనాన్ని చాటి చెప్పారు. చిన్నారులు సైతం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రక్షాలు చేతికి కట్టుకుంటూ శు భాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధం కావాలి



*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:* రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం రాయగూడెం గ్రామం నందు ఆగ్రామ బిజేపి కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజేపి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన చెప్పారు. ప్రజల మన్ననలను పొందుతూ గ్రామ స్థాయిలో బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజేపి కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, రాయగూడెం గ్రామ బిజేపి కమిటి అధ్యక్షుడు సూర్యపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కర్ష మోహన్‌రావు, మాతంగి పుల్లయ్య, గూగుల్ వెంకటేష్, ఎస్‌కే. బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సౌందర్య లహరి స్తోత్రం పారాయణం



*నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:* ఆషాడమాసం, అమావాస్య ఆదివారంను పురస్కరించుకుని నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు శంకరాచార్యుల వారి సౌందర్య లహరి స్తోత్రంను మహిళా భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా పారాయణం చేసారు. అనంతరం, మహిళలు పరస్పరం చేతులకు గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనంలో ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి కృష్ణారావు

*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:* అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ మత్తులో భారతం అన్న అంశంపై కవి సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 ఫార్మాసిస్టుగా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు ఓ మానవుడా మత్తు వదలరా..! అన్న కవితకు పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కవి సమ్మేళనాన్ని రాచమల్ల ఉపేందర్, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్‌లు విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 50మంది కవులు డ్రగ్స్ మహమ్మారిపై కవితా గానం వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ అధికారి సుంకరి రమేష్ పాల్గొని కవులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.



# ఏజెన్సీలో కార్పొరేట్ వ్యవసాయం!!

**గిరిపుత్రుల భూముల్లో తిష్టవేస్తున్న ఆంధ్రావాసులు**

**అభివృద్ధి పేరుతో విలువైన అటవీ సంపద ధ్వంసం**

**కనుమరుగవుతున్న జీడి, మామిడి తోటలు!!**

**చోద్యం చూస్తున్న అధికారులు!!**

ములకలపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:









ఏజెనీ ్స భూములపై ఆంధ్రావాళ్ల కన్నుపడింది. ఇక్కడ భూములు వాణిజ్య పంటలకు అన్ని అనుకూలంగా ఉండటంతో పాటు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహం వారికి మరింత కలిసివచ్చే అంశమైంది. ఇక్కడ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఉచితంగా అందించడంతో ఆంధ్రాప్రాంతం వాళ్ళు ఇక్కడ వ్యవసాయం చేసేందుకు దేగల్లా వాలిపోయి కార్పొరేట్ వ్యవసాయానికి తెరలేపారు.

**అభివృద్దే మంత్రంగా:**

భూముల అభివృద్ధి పేరుతో అలవ సలవాలకు(తక్కువ కవులికి) అమాయక ఆదివాసి గిరిజనుల నుండి భూములు కవులుకు తీసుకొని వారి పేరుమీద వస్తున్న ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకుంటూ కార్పొరేట్ తరహాలో వ్యవసాయం చేస్తున్నారు.

**అంతరించి పోతున్న సాంప్రదాయ పంటలు:**

కార్పొరేట్ వ్యవసాయం ఏజెన్సీలో ప్రారంభమైన నాటి నుండి వేల సంవత్సరాల నుండి సాగు చేస్తున్న సాంప్రదాయ పంటలు మామిడి, జీడి మామిడితో పాటు కనుమరుగు అవుతుండగా అపరాల సాగు ఆచూకి లేకుండా పోయింది. ఇందుకోసం కార్పొరేట్ దారులు ఏజెన్సీలో వందలాది ఎకరాల మామిడి, జీడి మామిడి తోటలను మిషన్‌ల సహాయంతో తొలగించడమే కాకుండా గెట్లపై ఉన్న వేప, టేకు, తాటి, వెదురు, ఈత వంటి వృక్ష సంపదను తొలగిస్తున్నారు. ఇది పర్యావరణకు పెనుముప్పుగా మారనున్నాదని నెత్తినేరుమెతు ్తకున్న పట్టించుకునే నాధుడే లేడని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నీరుగారుతున్న ఏజెన్సీ చట్టాలు**

ములకలపల్లి మండలంలో ఏజెన్సీ చట్టాలు నీరు గారిపోతున్నాయి. అమాయక ఆదివాసీ గిరిజనులకు చెందిన భూములను తక్కువ మొత్తంలో కవులుకు తీసుకొని ప్రభుత్వం ద్వారా రాయతీలు పొందుతూ లక్షలు గడిస్తున్నారు. వారి నుండి మరలా ఇతరులకు అట్టి భూములనే అధిక ధరలకు కవులుకు ఇస్తూ ఆదివాసీలను మోసం చేస్తున్నారు. ఇలా గిరిజనేరుతులు ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ అధికారులకు అమ్యామ్యాలు ఇచ్చుకుంటూ వారి హావా కొనసాగిస్తున్నారు.

**కార్పొరేట్ వ్యవసాయానికి అధికారుల అండదండలు:**

ఏజెన్సీలోని వాణిజ్య వ్యవసాయానికి అనుకూలమైన ప్రాంతాలలో ములకలపల్లి మండల ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చు. మండలం నుండి కిన్నెరసాని తాటి వాగుతో పాటు పదుల సంఖ్యలో వాగులు వంకలు ప్రవహిస్తూ ఉంటాయి.ఇక్కడ ఏడాది పాటు పుష్కలంగా నీరు దొరుకుతుంది. అంతే కాకుండా భూగర్భ జలాలు 30 అడుగుల లోతులోనే ఉంటాయి. అందుకే ఈ ప్రాంతం వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది. జిన్నెలగూడెం, రాచన్నపేట, ముత్యాలంపాడు, రాజాపురం, చింతపేట, గండుకోళ్ళు, పాత గంగారం, కొబ్బరిపాడు, తిమ్మంపేట, మంగలగుట్ట, తాళ్ళపాయ, పాతూరు తదితర గ్రామాలలో కార్పొరేట్ తరహాలో పెద్ద ఎత్తున అరటి, చెరుకు, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటలను పండిస్తున్నారు. ఈ కార్పొరేట్ వ్యవసాయానికి స్థానిక అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నిజానికి సామాన్యుడు వ్యవసాయ మోటర్ పెట్టుకోవడానికి అనుమతులు కావాలంటే రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు అనేక కొర్రీలు పెట్టి కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పు కుంటారనేది జగమెగిరిన సత్యం. కాని ఇదే కార్పొరేట్ వాళ్ళకు బోర్లు వేసేందుకు అనుమతులు కావాలంటే ఎటువంటి అనుమతులు లేకుండా దొడ్డిదారిలో స్తంభానికి ఓ రేటు చొప్పున నిర్ణయించి రోజుల వ్యవధుల్లోనే అనుమతులు ఇస్తూ విద్యుత్ లైన్‌లు వేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ వ్యవసాయంతో భూసారం తగ్గడంతో పాటు పర్యావరణకు మెనుముప్పుగా మారనున్న నేపథ్యంలో దానిపై దృష్టి సారించి కార్పొరేట వ్యవసాయాన్ని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల వాసులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గండిప్రోలు గ్రామంలో ఆదివారం నిబంధనలకు విరుద్ధంగా విలువైన టేకు మొక్కలను ఓ ఆదివాసి గిరిజనుడికి చెందిన భూమిని కవులుకు తీసుకున్న గిరిజనేతరుడు ఎటువంటి పర్మిషన్ లేకుండా తొలగిస్తుండగా సమాచారం అందుకున్న అటవీ అధికారులు అక్కడికి చేరుకున్నారు. అట్టి పొలంలో జరుగుతున్న పనులను అటవీ అధికారులు అడ్డుకోవడం జరిగింది.

## ఎమ్మెల్యే పాయంకు ఘనసన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న నిమ్మల హరీష్‌యాదవ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్, కిషోర్, దాసరి సాంబ, ఎడమకంటి పిచ్చిరెడ్డి, కుమార్, అజయ్, సాయి, వినోద్, కళ్యాణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నెల నెలా వెన్నెల 7వ వార్షికోత్సవ నాటికల పోటీలు ప్రారంభం

**బ్రోచర్ విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:



నెల నెల వెన్నెల 7వ వార్షికోత్సవ వేడుకలను 9,10,11 తేదిల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన సంఘ నాటికల పోటీలు ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు సుబ్రహ్మణ్యకుమార్, మోట మర్రి జగన్మోహన్‌రావులు తెలిపారు. ఈ ఆహ్వాన పత్రిక బ్రోచర్‌నుడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా హాజరై బ్రోచర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు రోజుల పోటీలలో ఏదో ఒక రోజు నేను కూడా పాల్గొని కళాకారులకు, కళాభిమానులకు సహకరిస్తానని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కళా పరిషత్ చైర్మన్ డాక్టర్ నాగబత్తిని రవి తదితరులు పాల్గొన్నారు. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ

## ప్రతి సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్**

ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త:

నేటి నుండి ప్రతి సోమవారం జిల్లాలోని అన్ని మండల తహాశీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను తమ పరిధిలోని మండల తహాశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని అయన అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంట్లో పాతిపెట్టిన గంజాయిని పట్టుకున్న పోలీసులు

**- పసిగట్టి పట్టించిన పోలీసు గ్రేస్‌డాగ్**

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



ఇంటిఆవరణంలో పాతిపెట్టిన గంజాయిని ఆదివారం మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. ఎంతోకాలంగా పోలీసుల కళ్లుకప్పి భూమిలో పాతిపెట్టి గంజాయిని విక్రయిస్తున్న స్మగ్లర్‌ను పోలీసు గ్రేస్‌డాగ్ ద్వారా ఇట్టే పట్టేశారు. మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంట ఏరియాలో గురువయ్య అనే వ్యక్తి ఇంటి ఆవరణలో గంజాయిని పాతిపెట్టాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు గ్రేస్‌డాగ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా.. పోలీసు డాగ్ గంజాయి వాసనను పసిగిట్టిందని దీంతో తవ్వి చూడగా 2కేజీల గంజాయి బయటపడిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని విక్రయదారునిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఇకపై గంజాయి విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని, పోలీసు డాగ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.